# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 21 | బుధవారం 22-01-2025 | పేజీలు : 12 | వెల-6




## సీఎం చంద్రబాబు కృషితో విశాఖ ఉక్కు పరిశ్రమకు ఆర్థిక భరోసా

- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



నంద్యాల ప్రతినిధి. జనవరి 21 . పల్లె వెలుగు

ఉత్తరాంధ్రకే గాక యావత్ ఆంధ్ర రాష్ట్రానికి మణిహారం విశాఖ కర్మాగారమని, వేలాది మంది తెలుగు వారు కలిసి పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ అని, విశాఖ ఉక్కు పరిశ్రమను పునరుజ్జీవింప జేయడానికి కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.మంగళవారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఓ ప్రకటనలో

-మిగతా2లో

## ఢిల్లీ ఎన్నికలు

### మరో మేనిఫెస్టో విడుదల చేసిన బీజేపీ

బీజేపీ సంకల్ప్ పత్ర పార్ట్-2ను
విడుదల చేసిన అనురాగ్ ఠాకూర్
పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే
వారికి రూ. 15 వేల
ఆర్థికసాయం
అర్హులైన విద్యార్థులకు కేజీ నుంచి
పీజీ వరకు ఉచిత విద్య

2లో




## ఆంధ్రప్రదేశ్ లో డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటు చేయండి!

### మాస్టర్ కార్డ్ ఫౌండర్ ప్రెసిడెంట్ రాజమన్నార్ తో లోకేష్ టీ!



-మిగతా4లో

దావోస్ చీఫ్ బ్యూరో
జనవరి 21 పల్లె వెలుగు

మాస్టర్ కార్డ్ హెల్త్ కేర్ బిజినెస్ ఫౌండర్ ప్రెసిడెంట్, మార్కెటింగ్ ఛీఫ్ రాజమన్నార్ తో రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ దావోస్ బెల్వెడేర్ లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ లో ఇప్పటికే ఉన్న టాలెంట్ పూల్ ను ద ృష్టిలో ఉంచుకొని ఎపిలో డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటు చేయండి, దీనిద్వారా దక్షిణాదిలో మాస్టర్ కార్డ్ కార్యకలాపాలను విస్తరించే అవకాశం ఉందన్నారు. మాస్టర్ కార్డ్ కంపెనీ ప్రాధాన్యత అయిన ఫిన్ టెక్ కు అనుగుణంగా ఎపిలో ఐటి వర్క్ ఫోర్స్ ను తయారుచేయడానికి నైపుణ్యాభివ ృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. మాస్టర్ కార్డు హెల్త్ కేర్ మార్కెటింగ్ ఛీఫ్ రాజమన్నార్ మాట్లాడుతూ...



# రంగం ఏదైనా.. భారతీయులదే విజయం

వంద దేశాల్లో తెలుగు ప్రజల సేవలు
గ్లోబల్ ఎంటర్ప్రెన్యూర్లుగా
ఎదిగే సత్తా ఉంది
స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్
ఏపీ విధానం
గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ ఫ్యూయల్
రంగంలో అగ్రగామిని చేస్తాం
ఆంధ్రప్రదేశ్‌లో అవకాశాలను
అందిపుచ్చుకోండి
దావోస్ సీఐఐ సెషన్‌లో
ముఖ్యమంత్రి చంద్రబాబు

2లో



దావోస్, చీఫ్ బ్యూరో జనవరి 21 : పల్లె వెలుగు

వ్యాపార, వాణిజ్య రంగాల్లో విజయం సాధించి... గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్లుగా ఎదిగే సత్తా భారతీయల్లో ఉందని..., ప్రపంచంలో అందరికీ అత్యంత ఆమోదయోగ్యమైన ఏకైక కమ్యునిటీగా భారతీయులు గుర్తింపు పొందారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యూఈఎఫ్) రెండో రోజున, భారత పరిశ్రమల సమాఖ్య(సీఐఐ) ప్రత్యేక సెషన్‌లో గ్రీన్ ఇండస్ట్రియలైజేషన్‌పై ముఖ్యమంత్రి ప్రసంగించారు.

## జనసేనకు గుడ్ న్యూస్... గాజు గ్లాసు గుర్తు రిజర్వ్ చేసిన ఎన్నికల సంఘం

గత ఎన్నికల్లో 100 శాతం స్ట్రయిక్ రేట్ తో
జనసేన విజయాలు
పోటీ చేసిన 21 అసెంబ్లీ స్థానాల్లో, రెండు
ఎంపీ స్థానాల్లో జయభేరి
పవన్ కల్యాణ్ కు లేఖ పంపిన కేంద్ర
ఎన్నికల సంఘం
గాజు గ్లాసు గుర్తు ఇక మీకే సొంతం
అంటూ స్పష్టీకరణ




## నాణ్యత పేరుతో రైతులను నట్టేట ముంచుతున్న పొగాకు కంపెనీలు.



ఐ టి సి, వి ఎస్ టి పొగాకు కంపెనీల ఇష్టారాజ్యం
బయట మార్కెట్లో రూ.15 వేల నుండి రూ.18 వేలు పలుకుతున్న ధరలు.
గోడౌన్ల వద్ద తిండి తిప్పలు లేకుండా అలమటిస్తున్న రైతులు.
నాణ్యతలేమి సాకుతో రూ.2 వేల నుండి రూ.4 వేలు తగ్గింపు
భారీగా నష్టపోతున్న పొగాకు రైతులు.

నందికొట్కూరు, జనవరి21 పల్లె వెలుగు

నందికొట్కూరు నియోజకవర్గ పరిధిలో నందికొట్కూరు, జూపాడుబంగ్లా, పగిడ్యాల, మిడుతూరు మండలాల పరిధిలో రైతులు వివిధ రకాల పంటలు వేస్తారు. అయితే గత రెండేళ్లుగా కొందరు దళారులు పొగాకు పంటను సాగు చేయండి. మార్కెట్ ధరకన్నా ఎక్కువగా రేటు ఇస్తాము. మేమే విత్తనాలు ఇస్తాం. మీరు పంటలు వేసి పంట వచ్చాక మాకు మాత్రమే అమ్మాలంటూ రైతులకు మాయమాటలు చెప్పి ఒప్పించుకున్నారు కొందరు పొగాకు కంపెనీల దళారులు. అదే నిజమనుకున్న రైతులు వారి మాటలను నమ్మి విత్తనాలు తీసుకొని అగ్రిమెంట్ చేసుకున్నారు. వ్యవసాయశాఖ నందికొట్కూరు సబ్ డివిజన్ పరిధిలో దాదాపు 5 వేల హెక్టార్లలో చుక్కబర్లి , నాటు పొగాకు, నూరి రకాల పొగా పంటలను సాగు చేశారు. రైతులు గత 5 నెలలుగా రాత్రి పగలు కష్టపడి పని చేసి పంటలు పండించుకున్నారు. నేడు ఎవరైతే అగ్రిమెంట్ చేసుకున్న దళారులు ఉన్నారో వారి వద్దకు పొగాకు బేళ్లు తీసుకుని వెళ్లారు రైతులు. నందికొట్కూరు,

-మిగతా2లో

# రంగం ఏదైనా..
# భారతీయులదే విజయం

100కు పైగా దేశాల్లో తెలుగువారు ఉన్నారని, తక్కువ సమయంలోనే ఇంతలా తెలుగువారు విశ్వవ్యాప్తం అవుతారని ఎవరూ ఊహించలేదన్నారు. మానవ వనరుల లభ్యత ఏపీకి ప్లస్ పాయింట్ అని, భారతీయ పారిశ్రామికవేత్తలు, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంతోమంది ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు దోహదపడుతున్నారని, తమ ప్రతిభతో రాణిస్తున్నారని ముఖ్యమంత్రి అన్నారు.

**సరైన సమయంలో సరైన ప్రధాని :**

“25 ఏళ్ల క్రితం బిల్ గేట్స్ ఇంటర్నెట్ ప్రవేశపెట్టారు. 1991లో భారత ప్రభుత్వం ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చింది. ఈ రెండింటిని అవకాశంగా తీసుకుని మేము రెండవ దశ సంస్కరణలు తీసుకొచ్చాం. ఫలితాలు వచ్చాయి. సరైన సమయమంలో దేశానికి సరైన వ్యక్తి ప్రధానిగా ఉన్నారు. మూడవ సారి నరేంద్ర మోదీ ప్రధాని అయ్యారు. చాలా దేశాల్లో రాజకీయ సందిగ్ధత ఉంది... కానీ భారతదేశంలో అది లేదు. పరిపాలనలో ఒక స్పష్టతతో వెళ్తున్నారు.” అని చంద్రబాబు అన్నారు.

**నాటి సంస్కరణల ఫలితమే నేటి హైదరాబాద్ :**

నాడు తాను తెచ్చిన సంస్కరణలతో రెండున్నర దశాబ్ధాల్లో హైదరాబాద్ అభివృద్ధి చెందిందని, గ్రూప్ ఆఫ్ కాన్సెప్ట్ రూపొందించడంలో ట్రాక్ రికార్డ్ ఉందని, హైదరాబాద్ కూడా ఒక గ్రూప్ ఆఫ్ కాన్సెప్ట్ నగరం అయ్యిందని అన్నారు. దేశంలో నివాసయోగ్యానికి హైదరాబాద్ అత్యంత అనువైనం ప్రాంతంగా తీర్చిదిద్దామని అన్నారు. ఫార్మా, ఐటీ, ఫైనాన్స్, క్రీడలు, ఆసుపత్రులు ఇలా అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధించిందన్నారు.

**వచ్చేది భారత యుగం :**

వృద్ధి రేటులో భారతదేశం అగ్రగామిగా ఉందని, ఇదే స్థాయిలో వృద్ధి నమోదు చేస్తామనే నమ్మకం ఉందన్నారు. 2028 నుంచి భారత యుగం ప్రారంభమవుతుందని చెప్పారు. భారతదేశాన్ని ప్రపంచంలో సూపర్ పవర్‌గా చేసేందుకే 'వికసిత్ భారత్ 2047' ప్రణాళికలను ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ అమలు చేస్తున్నారని, సుస్థిర ప్రభుత్వంతో కూడిన 'దార్శనికత కలిగిన నాయకుడు' మోదీ అని చంద్రబాబు ప్రశంసించారు. సంపద సృష్టిలో భారతీయులు అగ్రగామిగా ఎదగడం ద్వారా 2047 నాటికి భారత్ తొలి రెండు ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. స్వరా?ంధ్ర %--% 2047 విజన్ రోడ్‌మ్యాప్‌లో భాగంగా రాష్ట్రంలో అమలు చేస్తున్న పది మార్గదర్శక సూత్రాలను ముఖ్యమంత్రి వివరించారు. కాస్ట్ ఆప్టిమైజేషన్, పర్యావరణ సమతుల్యతపై దృష్టి పెట్టి గ్లోబల్ గ్రీన్ హైడ్రోజన్, ఫ్యూయల్ మార్కెట్‌లలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా చేస్తున్నామని, కాకినాడ వంటి పటిష్టమైన ఓడరేవుల ద్వారా ప్రపంచానికి గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తులను ఎగుమతి చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. స్వరా?ంధ్ర %--% 2047 విజన్ రూపకల్పనలో టాటా సన్స్ చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ మార్గనిర్దేశాన్ని మరిచిపోలేమన్నారు.

**అమరావతిలో గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ :**

భవిష్యత్ నాయకులను సిద్ధం చేయడానికి అమరావతిలోని గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ (%+ాజ%) దోహదపడుతుందన్నారు. నాయకత్వ వికాసాన్ని పెంపొందించడానికి స్విట్జర్లాండ్‌కు చెందిన ఐఎండీ బిజినెస్ స్కూల్, జీఎల్‌సీ మధ్య అవగాహన కలిగిందన్నారు. సంక్లిష్ట సమస్యలను పరిష్కరించడానికి, దైనందిన జీవితాన్ని మెరుగుపరచడానికి ఏఐ, రియల్ టైమ్ డేటా వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాల్సిన అవసరాన్ని చంద్రబాబు వివరించారు. భారతదేశం అందించిన సేంద్రియ వ్యవసాయం ప్రపంచ సమాజానికి ఒక వరంగా చంద్రబాబు పేర్కొన్నారు. పీ4 మోడల్ ద్వారా ప్రభుత్వ-ప్రైవేటు-పబ్లిక్ భాగస్వామ్యాన్ని ఇటు పాలనలోనూ తీసుకువచ్చామని చెప్పారు. హరిత పారిశ్రామికీకరణ, డీప్-టెక్ ఇన్నోవేషన్, సమ్మిళిత నాయకత్వంపై దృష్టి సారించామని చెప్పారు.

**గ్రీన్ ఎనర్జీ-గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా ఏపీ :**

రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌కు గ్లోబల్ హబ్‌గా మార్చడానికి కృషి చేస్తున్నట్టు చంద్రబాబు చెప్పారు. ఇంధన సంస్కరణలు కూడా సుస్థిర అభివృద్ధికి ఒక ఉదాహరణగా తెలిపారు. 1999లో రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభం ఎదుర్కొంటున్న సమయంలో సాహసోపేతమైన విద్యుత్ సంస్కరణలను ప్రవేశపెట్టి విజయం సాధించనని గుర్తు చేశారు. నాడు దేశం తీవ్రమైన విద్యుత్ కొరతను ఎదుర్కొంది, పరిశ్రమలు మూసివేయవలసి వచ్చిందని.. కొన్ని సవాళ్లు-భయాలు ఉన్నప్పటికీ క్లిష్టమైన సంస్కరణలను చేపట్టానని... ఆనాటి సంస్కరణల వల్ల తన రాజకీయంగా నష్టం కలిగించిందని, అయితే ఆ నిర?యాలతో ఇప్పుడు ప్రయోజనాలు పొందుతున్నామనే సంతృప్తి ఉందన్నారు. అలాగే సౌర, పవన విద్యుత్ ఉత్పత్తిలో గణనీయమైన పురోగతిని సాధించామని, ఇంధన ఖర్చులు తగ్గించగలిగామని అన్నారు.

**మిషన్ మోడ్‌లో క్లీన్ ఎనర్జీ పాలసీ అమలు :**

సుస్థిర లక్ష్యాలను సాధించేందుకు మిషన్-మోడ్ విధానంతో ఆంధ్రప్రదేశ్‌ను క్లీన్ ఎనర్జీ హబ్‌గా మార్చాలనేది తన ఉద్దేశంగా ముఖ్యమంత్రి చెప్పారు. 2030 నాటికి 500 %వీఔ% పునరుత్పాదక విద్యుత్‌ను, 500 మిలియన్ మెట్రిక్ టన్నుల (%వీమీ%) గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేయడానికి ఇంధన రంగంలో 115 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడులను ఆకర్షించామని, ఇది జాతీయ లక్ష్యంలో 30 శాతంగా చెప్పారు.

**ఏపీలో భారీ గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులు:**

భారతదేశ పునరుత్పాదక ఇంధన ఆశయాలను వేగంగా సాధించేలా జాయింట్ వెంచర్‌గా నెలకొల్పుతున్న 21 బిలియన్ డాలర్ల విలువైన గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టును ఇటీవల ప్రధానమంత్రి విశాఖపట్నంలో శంకుస్థాపన చేశారని ముఖ్యమంత్రి చెప్పారు. అదనంగా, బయో ఫ్యూయల్ రంగంలో రిలయన్స్ రూ. 65 వేల కోట్ల పెట్టుబడులు ఏపీలో పెడుతోందని అన్నారు.

**ప్రజల చెంతకు సాంకేతిక పురోగతులు:**

ప్రజల్నే విద్యుత్ ఉత్పత్తిదారులుగా చేసేలా రూఫ్‌టాప్ సౌర విద్యుత్ ఏర్పాటును, కర్బన ఉద్గారాలను తగ్గించడానికి నెట్ జీరో లక్ష్యంగా ఎలక్ట్రిక్ వెహికల్ (%జుఎ%)ను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. డ్రోన్ సాంకేతికతను వ్యవసాయరంగ అభివృద్ధికి వినియోగిస్తున్నామని అన్నారు.

**పారిశ్రామికవేత్తలకు మద్దతు:**

స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనేది తమ విధానమని, పారిశ్రామిక వేత్తలకు, ఇంధన వ్యయాలను మరింత తగ్గించేలా నిరంతర పరిశోధనలు - అభివృద్ధికి తమ మద్దతు ఉంటుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. తన ప్రసంగంలో 1995 నుంచి నేటి దాకా సీఐఐతో తనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. అలాగే... పేదరికం, సమాజంలో అసమానతలను రూపుమాపడానికి కార్పొరేట్ సంస్థలు, అధిపతులు ముందుకొచ్చి బాధ్యత తీసుకోవాలని ముఖ్యమంత్రి ఈ సందరరేగా పిలుపునిచ్చారు.

# సీఎం చంద్రబాబు కృషితో విశాఖ ఉక్కు పరిశ్రమకు ఆర్థిక భరోసా

తెలుపుతూ నాపై ఉన్న కేసుల నుంచి నాకు విముక్తి కల్పించండని, కావాలంటే మా రాష్ట్రాన్ని తాకట్టుపెడతానని గత సీఎంగా జగన్మోహన్ రెడ్డి ఢిల్లీ వెళ్ళేవారని, నేడు అందుకు భిన్నంగా సీఎం చంద్రబాబు నాయుడు ఢిల్లీ వెళ్ళి వస్తున్నారని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటనకు వెళ్ళి వచ్చిన ప్రతీసారి ఆంధ్రప్రదేశ్ కు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్తునే ఉందని, నేడు ఆర్థిక సంక్షోభంలో పూడుకుపోయిన విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడేందుకు రూ.11,440 కోట్లు ఆర్థిక ప్యాకేజీని ఇచ్చేందుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినేట్ కమిటీ ఆమోద ముద్ర వేసిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేయాలి, ఉక్కు ఆస్తులను అమ్ముకోవాలని జగన్మోహన్ రెడ్డి ప్రయత్నిస్తే, విశాఖ ఉక్కును ఏ విధంగా పరిరక్షిం చాలని సీఎం చంద్రబాబు ఆహర్నిశలు శ్రమిస్తున్నారని ఆమె అన్నారు.ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తికి సామర్థ్యమున్న విశాఖ స్టీల్ ప్లాంట్ గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అప్పుల్లో కూరుకుపోయిం దని, కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉత్తరాంధ్ర అభివృద్ధితో పాటు విశాఖ ఉక్కు పరిశ్రమపై ఉమ్మడి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.ఈ సంక్షోభం నుంచి గట్టెక్కాలంటే రూ.18 వేల కోట్లైన అవసరమని విశాఖ పర్యటనకు వచ్చిన కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు, ఎంపీ భరత్ తదితరులు విన్నవించిన కొద్ది రోజులకే ఎమర్జెన్సీ అడ్వాన్స్ ఫండ్ కింద జీఎస్టీ చెల్లింపులకు రూ.500 కోట్లు, ముడి సరుకు సంబంధించి బ్యాంకు అప్పుల చెల్లింపులకు రూ.1,150 కోట్లు చొప్పున మొత్తం రూ.1,650 కోట్లను రెండు విడతల్లో కేంద్రం ఆర్థిక సాయం అందించిందని, నేడు స్టీల్ ప్లాంట్ ను సంక్షోభం నుంచి ఆదుకునేందుకు చంద్రబాబు కృషికి ఫలితంగా రూ.11,440 కోట్లు సాయాన్ని కేంద్ర ప్రకటించడం అభినందనీయమని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.1994లో నష్టాల పేరుతో బీఐఎస్ఆర్ ప్రమాదం ఏర్పడితే.. దాన్ని అధిగమించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబడి పునర్వ్యవస్థీకరణ జరప కుండా.. ప్లాంట్లను అమ్మడానికి ప్రయత్నించిందని . అందుకు ఎర్రన్నాయుడు నేతృత్వంలో టీడీపీ ఎంపీలు పోరాటంతో కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తగ్గిందన్నారు. 1998లో నాటి ప్రధాని అటల్ బిహారి వాజిపేయ్ తో మాట్లాడి రూ.1,650 కోట్లు తీసుకువచ్చి విశాఖ ఉక్కును పరిరక్షించారని, కేంద్ర ప్రభుత్వమిచ్చిన రుణాన్ని ఈక్విటీగా మార్చాలని, రుణంపై వడ్డీని మాఫీ చేసి బీఐఎఫ్ఆర్కు వెళ్ళకుండా తప్పించాలని టీడీపీ ఎంపీలు కోరడంతో నాటి ఉక్కు శాఖ మంత్రి నవీన్ పట్నాయక్ రూ.1,333 కోట్ల రుణాన్ని ఈక్విటీగా మార్చడంతో పాటు విశాఖ స్టీల్ ప్లాంట్ సమగ్రాభివృద్ధి కోసం కన్సల్టెంట్ను కూడా ఏర్పాటు చేశారని, ఉక్కు కర్మాగారానికి రికార్డు స్థాయిలో లాభాలు వచ్చేలా తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేయడం జరిగిందని, 2002లో అప్పటి కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా పేర్కొనడం జరిగిందని ఆమె వివరించారు.అప్పుడు నష్టాల్లో ఉన్నప్పుడు కాపాడింది... నేడు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో నుంచి స్టీల్ ప్లాంట్ను గట్టెక్కించింది సీఎం చంద్రబాబే నని, తప్పుడు కూతలతో వైసీపీ ఎంత దుష్ప్రచారం చేసినా వారి మాటలను వినే పరిస్థితుల్లో ప్రజలు లేరని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

# నాణ్యత పేరుతో రైతులను నట్టేట ముంచుతున్న పొగాకు కంపెనీలు.



మిడుతూరు మండలాల్లోని జామ్ జామ్, పంచముఖి, మాసాపేట లో, ఇలా కొన్ని గోడౌన్ లు ఉన్నాయి. ఈ గోడౌన్స్ లో కనీస సౌకర్యాలు రైతులకు కల్పించకుండా రైతులు పండించిన పొగాకు బేల్లను గోడౌన్స్ వద్దకు తీసుకురావాలని కంపెనీ ప్రతినిధులు ఆదేశించారు. గోడౌన్ వద్దకు పొగాకు బేల్లను తెచ్చిన రైతులు గోడౌన్ లో కటా వేస్తుండగా పొగాకు నల్లగా మారిందని ధర తక్కువ వస్తుందని, తేమ శాతం ఎక్కువగా ఉందని రేటు తగ్గుతుందని ఇలా లేనిపోని సాకులు చెబుతూ రూ.15 వేల రూ.18 వేలు తీసుకోవాల్సిన ఐ టి సి, వి ఎస్ టి కంపెనీలు రూ.7 వేలు నుండి రూ.12 వేలు, బాగుంటే రూ.15 వేలు ఇలా మాత్రమే కొంటూ రైతులను నట్టేట ముంచేస్తున్నారు. మన ఉమ్మడి కర్నూలు జిల్లాలో వేస్తున్న ఈ పొగాకు పంట దేశ విదేశాలకు ఎగుమతులు చేస్తున్నట్లు కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. అయితే ఈ కంపెనీ ప్రతినిధులు (దళారుల) వారికి నచ్చిన విధంగా రైతులకు క్వింటం కు రూ.12 వేలు రూ.15 వేలు ఇస్తుండగా ఇతర రాష్ట్రాలు విదేశాలకు రూ.20 వేల నుండి రూ.25 వేల వరకు అమ్ముకుంటున్నట్లు రైతులు చెబుతున్నారు. రైతులకు ధర దోపిడీ చేస్తున్న కంపెనీలపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయంపై వ్యవసాయ అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాల్సి ఉండగా ఎవరు పట్టించుకోకపోవడం గమనార్హం.ఇలా దళారుల చేతుల్లో చితికిపోతున్న రైతుల బతుకులను మార్చాలని రైతులకు న్యాయంగా మార్కెట్ ధర ప్రకారం రైతులకు నష్టం జరగకుండా ధర చెల్లించేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# ఢిల్లీ ఎన్నికలు

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతోంది. ఎన్నికల్లో గెలిచేందుకు ఆప్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఓటర్లను ఆకర్షించే హామీలను గుప్పిస్తున్నాయి. ఇప్పటికే మేనిఫెస్టోను ప్రకటించిన బీజేపీ... తాజాగా మరో మేనిఫెస్టోను విడుదల చేసింది. తాము అధికారంలోకి వస్తే అర్హులైన విద్యార్థులకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తామని బీజేపీ తెలిపింది. పాలిటెక్నిక్, ఐటీఐలలో టెక్నికల్ కోర్సులు చేస్తున్న షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు భీమ్ రావ్ అంబేద్కర్ స్టైఫండ్ పథకం కింద ప్రతి నెలా రూ. 1,000 చొప్పున ఉపకార వేతనాలు అందజేస్తామని పేర్కొంది. యూపీఎస్సీ, స్టేట్ సివిల్ సర్వీస్ కమిషన్ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే యువతకు రూ. 15 వేల ఆర్థికసాయం అందజేస్తామని ప్రకటించింది. ఈ మేరకు బీజేపీ సంకల్ప్ పత్ర పార్ట్-2ను కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ విడుదల చేశారు. ఆప్ హయాంలో చోటుచేసుకున్న కుంభకోణాలు, అవినీతిపై సిట్ ఏర్పాటు చేస్తామని ఈ సందరరేగా అనురాగ్ ఠాకూర్ చెప్పారు. సంకల్ప్ పత్ర పార్ట్-1ను బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఇటీవలే విడుదల చేశారు. గరిణీ స్త్రీలకు రూ. 21 వేల ఆర్థికసాయం, మహిళా సమృద్ధి యోజన కింద ఢిల్లీలోని మహిళలకు నెలకు రూ. 2,500 ఆర్థికసాయం, పేద కుటుంబాలకు సబ్సిడీపై ఎల్పీజీ సిలిండర్లను రూ. 500కే అందించడం వంటివి తొలి మేనిఫెస్టోలో ఉన్నాయి. మరోవైపు బీజేపీ మేనిఫెస్టోపై ఆప్ అధినేత కేజ్రీవాల్ స్పందిస్తూ... బీజేపీ అధికారంలోకి వస్తే అర్హులైన విద్యార్థులకు మాత్రమే ఉచిత విద్య లభిస్తుందా? అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వంలో ప్రతి విద్యార్థికి ఉచిత విద్య లభిస్తోందని చెప్పారు. ఈ విషయాన్ని ఢిల్లీ ప్రజలు గమనించాలని అన్నారు.

## పల్లె వెలుగు దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన బిజెపి నంద్యాల జిల్లా అధ్యక్షులు డాక్టర్ అభిరుచి మధు..



**నంద్యాల జిల్లా బ్యూరో :-జనవరి 21పల్లె వెలుగు** స్థానిక నంద్యాల పట్టణం లో నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న బిజెపి కార్యాలయంలో నందు పల్లె వెలుగు దినపత్రిక మరియు నంది దినపత్రిక ఎడిటర్ మహేష్ బాబు పల్లె వెలుగు దినపత్రిక ఉభయ నంద్యాల కర్నూలు జిల్లా బ్యూరో యు. శివకుమార్ నాయుడు వారి ఆధ్వర్యంలో పల్లె వెలుగు దినపత్రిక 2025 క్యాలెండర్ ను బిజెపి నంద్యాల జిల్లా అధ్యక్షులు డాక్టర్ అభిరుచి మధు నంద్యాల ఆవిష్కరించడం జరిగింది . ఈ సందరరేగా డాక్టర్. అభిరుచి మధు మాట్లాడుతూ, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తూ, మంచి వార్తలను సేకరించి, నిజాన్ని నిరరేయంగా, చాటి చెప్పాలని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తూ ప్రజల సమస్యలను ప్రభుత్వానికి చేరవేస్తూ వారి సమస్యలను పరిష్కరించే విధంగా పనిచేస్తున్న దినపత్రికలన్నిటికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నంద్యాల జిల్లా ఎన్నికల అధికారి జి. చంద్రమౌళి, బిజెపి సీనియర్ నాయకులు, పలువురు ప్రముఖులు మరియు జాతీయ కార్యవర్గ సభ్యురాలు మైనార్టీ మోర్చా శ్రీశైలం నియోజకవర్గం కోఆర్డినేటర్ మోమిన్ షబానా, నంద్యాల జిల్లా అర్బన్ బిజెపి మండల అధ్యక్షురాలు శ్రీమతి ప్రసన్నకుమారి, సీనియర్ పాత్రికేయులు, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొనడం జరిగింది.





## సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్‌కు గుండెపోటు

**కుటుంబంతో డెహ్రాడూన్ పర్యటనలో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అస్వస్థతకు గురవడంతో ఆసుపత్రికి తరలించిన కుటుంబ సభ్యులు స్టంట్ వేసి... ప్రాణాపాయం లేదని చెప్పిన వైద్యులు**




సికింద్రాబాద్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నేత పద్మారావు గౌడ్‌కు గుండెపోటు వచ్చింది. ప్రస్తుతం తన కుటుంబం సహా ఆయన డెహ్రాడూన్ పర్యటనలో ఉన్నారు. ఈ సమయంలో ఆయన అస్వస్థతకు గురయ్యారు. ఆయనకు గుండెపోటు వచ్చిందని గుర్తించిన కుటుంబ సభ్యులు వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించారు. పద్మారావు గౌడ్‌ను పరీక్షించిన వైద్యులు స్టంట్ వేశారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఎలాంటి ప్రాణాపాయం లేదని తెలిపారు.

# నంద్యాల డిఎస్పి ని మర్యాదపూర్వకంగా కలిసిన రజక సంఘం నాయకులు

## -రజకుల పై దాడులు, అక్రమ కేసులు, భూములు కబ్జాల పై న్యాయం చేయాలని విజ్ఞప్తి





**నంద్యాల ప్రతినిధి. జనవరి 21.పల్లె వెలుగు**):నంద్యాల డివిజన్ పరిధిలో రజకుల పై దాడులు, అక్రమ కేసులు పెట్టడం, భూములు కబ్జాల పై ద ృష్టి పెట్టి న్యాయం చేయాలని డిఎస్పీ మంద జావళి ఆలోన్సీ కు విన్నవించారు. స్థానిక నంద్యాల డిఎస్పీ కార్యాలయంలోమంగళవారం నాడు ఏపీ రజక ఎస్సీ సాధన చైతన్య సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ నాయకులు నంద్యాల డిఎస్పీ మంద జావళి ఆలాన్సీ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుఛ్ఛం అందజేసి అభినందించారు. అనంతరం ఏపి రజక ఎస్సీ సాధన చైతన్య సమితి రాష్ట్ర నాయకులు నందవరం శ్రీనివాసులు రజక, సి.హెచ్ సురేష్ లు విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో రజకులపై జరుగుతున్న అఘాయిత్యాలు దాడులు భూకబ్జాలు దౌర్జన్యాలు ఎక్కువ అయ్యాయి అని తెలిపారు. నంద్యాల జిల్లా పరిధిలోని కొలిమిగుండ్ల మండలంలో పెట్టి కోట గ్రామం లో రజకులకు నడవడానికి రాస్తా లేకుండా భూమిని కబ్జా చేసి రజకులపై దాడికి పాల్పడిన సంఘటన ఒకటైతే అవుకు మండలంలో ఇద్దరు రజక మహిళలపై అమానుషంగా దాడి చేసి తిరిగి రజకులపైనే అక్రమంగా కేసులు పెట్టడం దుర్మార్గమైన చర్య గా భావిస్తున్నామని తెలిపారు. నంద్యాల జిల్లాలో అగ్రవరా?ల కు పోలీస్ అధికార యంత్రాంగం కూడా వత్తాసు పలుకుతూ రజకులపై అక్రమ కేసులు నమోదు చేయడం చాలా విడ్డూరంగా ఉందని తెలిపారు. ఎందుకు రాజకీయంగా స్థానిక ఎమ్మెల్యేలను అడ్డుగా పెట్టుకుని వారి పేరు చెప్పుకొని గ్రామాలలో రజకులపై దాడులు చేస్తూ రౌడీయిజాన్ని ప్రదర్శిస్తున్నప్పటికీ పోలీసు అధికారులు చోద్యం చూస్తుండడమే కాకుండా తిరిగి రజకుల పైన బెదిరింపులకు పాల్పడుతూ వాళ్ళు చెప్పిన తినకపోతే కేసు కట్టి లోపల వేస్తాం అంటూ బెదిరింపులకు పాల్పడంలో పోలీసు అధికారులకు ఎంతవరకు సమంజసం అని తెలిపారు. అంతేకాకుండా రాష్ట్రంలో చిత్తూరు తూర్పుగోదావరి క ృష? కర్నూలు నంద్యాల కడప జిల్లాలో చాలా దారుణంగా రజకులపై అక్రమ కేసులు బనాయిస్తూ బెదిరింపులకు పాల్పడటం చాలా విద్యురంగా ఉందని అన్నారు గతంలో వైసీపీలో ఉన్నటువంటి నాయకులు టిడిపి అధికారులకు వచ్చిన తర్వాత మేము టిడిపి నాయకులు చెప్పుకుంటూ రాజకీయ నాయకులుగా చలామనవుతున్నారని, గత సార్వత్రిక ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీ అధినేత అయినటువంటి ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వైఎస్ఆర్సిపి నాయకులు ప్రజల జోలికి వస్తే తాటతీస్తాం అని చెప్పి ఈనాడు టిడిపి అధికారంలో పుట్టిన తర్వాత వైసిపి నాయకులందరినీ ఎక్కడికి ఎక్కడ స్థానిక నాయకుల ద్వారా టిడిపి పార్టీలో చేర్చుకోవడం హాస్యాస్పదంగా ఉందని ఆనాడు వైయస్సార్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రజకులకు ఎన్ని కష్టాలు ఉన్నాయో ఇప్పుడు టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ రజకులకు కష్టాలు కేసులు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మరి ఇలాంటి సంఘటనలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు,రాష్ట్ర ఐటి,ఉన్నత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు కు గుర్తుకు రావడం లేదా అని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రజకులు నూటికి 90 శాతం తెలుగుదేశం పార్టీకి అండగా ఉండి అది అధికారాన్ని తెచ్చి పెట్టారని, టిడిపి అధికారులకు వచ్చిన తర్వాత రజకుల సంక్షేమం అభివ ృద్ధి ఏమాత్రం పట్టించుకోకుండా ఉండటమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా రజకులపై అక్రమ కేసులు పెట్టడం జరుగుతున్నప్పటికీ, స్థానిక ఎమ్మెల్యేలు గానీ మంత్రులు గాని చివరకు ముఖ్యమంత్రిగాని పట్టించుకోకపోవడం చాలా దారుణంగా ఉందని అన్నారు. ఈ విషయాలను ద ృష్టిలో పెట్టుకొని ఏపీ రజక ఎస్సీ సాధన చైతన్య సమితి ఆధ్వర్యంలో పాదయాత్ర కార్యక్రమం చేపట్టి తర్వాత ప్రతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాలు రిలే నిరాహార దీక్షలు ర్యాలీలు చేపడతామని తెలిపారు. నంద్యాల సబ్ డివిజన్ పోలీస్ అధికారినిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన మంద జావలి ఆలోన్సీ ను ఏపీ రజక ఎస్సీ సాధన చైతన్య సమితి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి రజకుల సమస్యల గురించి వివరించడం జరిగింది. ఎందుకు డిఎస్పి మంద జావలి ఆల్ ఫోన్స్ స్పందించి నంద్యాల సబ్ డివిజన్లో రజకుల పై జరుగుతున్నటువంటి ఎటువంటి సమస్యలైనా నా ద ృష్టికి తీసుకురావాలని, వాటిని రాజకీయాలకు అతీతంగా పూర్తిస్థాయిలో రజకులకు న్యాయం చేస్తానని అన్నారు.

# సమయపాలన పాటిస్తూ.. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి



**కర్నూలు పల్లె వెలుగు.** నగరపాలక సిబ్బంది సమయపాలన పాటిస్తూ, కార్యాలయానికి వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని నగరపాలక సంస్థ కార్యాలయ మేనేజర్ ఎన్.చిన్నరాముడు ఉద్యోగులకు సూచించారు. మంగళవారం నగరపాలక కార్యాలయంలోని పన్ను వసూళ్లు, ప్రజా ఫిర్యాదుల స్వీకరణ, జనన మరణ ధ్రువీకరణ పత్రాల జారీ విభాగాలను మేనేజర్ ఆకస్మిక తనిఖీ చేశారు. నిత్యం ప్రజలు వచ్చే విభాగాల్లో పనిచేసే ఉద్యోగులు, ప్రజల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. పనివేళ్ళలో తప్పనిసరిగా ప్రజలకు అందుబాటులో ఉండటం విధిగా భావించాలని, వచ్చే ప్రజలకు సంత ృప్తి స్థాయిలో పనిచేసి పెట్టాలన్నారు. చిన్నపాటి కారణాలు చూపి ప్రజలను పదేపదే తిప్పుకోవద్దని, ఆయా విభాగాల్లో రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని, సమస్యలను తక్షణమే సంబంధింత అధికారులకి చేరవేయాలని మేనేజర్ ఆదేశించారు.



# 188 ఏళ్ళ వృద్ధుడు సియారాంబాబా.

## భారతావనిలో ఎవ్వరూ నమ్మలేని అరుదైన సంఘటన.



**మంత్రాలయం జనవరి 21పల్లె వెలుగు** :భారతావనిలోని బెంగుళూరు సమీపంలోని ఓగహాలో 188 ఏళ్ళ వ ృద్ధుడు సియారాం బాబా ఉన్నాడంటే అది ఎవ్వరూ నమ్మలేని అరుదైన సంఘటన అది. వివరాల్లోకి వెళ్ళితే...పొడవాటి జుట్టు. నెరిసిన గడ్డంతో క ృంగిపోయి కనిపించిన వ్యక్తి సియారాం బాబా. సరైన దుస్తులు లేక అర్ధనగ్నంగా ఉన్న బాబాను అక్కడి ప్రజలు కొందరు ఆయనను ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. ఆ మనిషి రూపురేఖలతో పాటు ఆయన వయస్సు కూడా చర్చనీయాంశమైంది. కర్నాటక రాష్ట్రరాజధాని బెంగుళూరుకు సమీపంలో ఓగుహాలో ఉన్న సాధువును కొందరు రక్షించారు. ఒంటిమీద బట్టలు లేకుండా పొడవైన తెల్లరంగు గడ్డంతో ఒంటిమీద కండలేకుండా మరీ బక్క చిక్కిపోయి ఉన్నాడు. సాధువుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతూ అప్పట్లో హల్చల్ చేసిందట. 24 సెకన్ల నిడివి ఉన్న ఆ వీడియోలో ఇద్దరు వ్యక్తులు సాధువును గుహలో నుంచి బయటకు తీసుకురావటం జరిగిందంటే. ఆ బక్కచిక్కిన సాధువుకు 188 సంవత్సరాల వయస్సు ఉంటుందని అక్కడి వారు అభిప్రాయపడ్డారట. అయితే అక్కడి నెటిజన్లు మాత్రం ఆయన వయస్సు 188 సంవత్సరాలంటే నమ్మలేదు. ఈనేపథ్యంలో ఆయన వయస్సు నిర్ధారించేందుకు ఎంతో మంది రంగంలోకి దిగటం జరిగిందట. వారికి అందిన వివరాల మేరకు సియారాం బాబాకు 110 ఏళ్ళు ఉంటాయని తేలిందట. అప్పట్లో నీవు భారత్ టైమ్స్ అనే జాతీయ మీడియా పబ్లిష్ చేసిన ఆర్టికిల్లో ఆ సియారాం బాబా గురించిన మరిన్ని వివరాలు లభించాయట. మధ్యప్రదేశ్ లోని ఖార్గోనె జిల్లాకు చెందిన సియారాం బాబా ఒంటికాలిపై 10సంవత్సరాలు చేసినట్లు అప్పటి వార్తాపత్రికల్లో ప్రచురితమైన ఆవార్తలు ద్వారా తెలిసిందన్నది విశ్వసనీయ సమాచారం. మధ్యప్రదేశ్ లోని ఖార్గోనే జిల్లాలోని నర్మదానది ఒడ్డున ఉన్న భ్యాటన్ ఆశ్రమంలో సియారాంబాబా నివసించే వారిని తెలుస్తోంది. అయితే అయినా వయస్సు గురించి ఎలాంటి స్పష్టత లేకపోయి నప్పటికి 109 లేదా 110 ఏళ్ళు ఉంటాయని చెప్పడం జరిగింది. మరికొందరు మాత్రం ఆయన వయస్సు 130 ఏళ్ళు ఉంటాయని పేర్కొన్నట్లు సమాచారం. అయితే చాలామంది ఆయన వయస్సు 110 ఏళ్ళు గానే చెప్పటం జరిగింది. వివిధ కోణాల్లో వెలువడు సమాచారాన్ని క్రోడికరించితేగాని సియారాం బాబా వయస్సును నిర్ధారణ చేయటం కష్టతరమేనని చెప్పవచ్చు.

# ఈనెల 23న. జరిగే ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ నగర మహాసభను.జయప్రదం చేయండి.





**కర్నూలు పల్లె వెలుగు** .కర్నూలు జిల్లా ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నగర 9వ మహాసభ అంబేద్కర్ భవన్లో జరుగు మహాసభకు కార్మికులు తరలి రావాలనీ వారు పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ కార్యాలయంలోని ఆటో వర్కర్స్ ముక్కుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మునేప్ప ఆటో వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి ఆర్ క ృషా?రెడ్డి లు మాట్లాడుతూ జనవరి 23న.తేదీల్లోకర్నూలు.అంబేద్కర్.భవన్లో జరుగు ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ 9 వ నగర్ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రవాణా రంగంలో ఉన్నటువంటి లక్షలాది ఆటో కార్మికుల కు భద్రత కల్పించడంలో విఫలం చెందారని వారు విమర్శించారు. నూతన రోడ్డు రవాణా చట్టం తీసుకొచ్చి కార్మికులను జైలుకు పంపేటువంటి పరిస్థితి తెచ్చారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాల బారినపడి చనిపోయిన, వికలాంగులు అయినటువంటి ఆటో కార్మికుల కుటుంబాలకు భరోసా కల్పించడానికి ఆటో రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. నిత్యము పెరుగుతున్నటువంటి పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు వలన కార్మికులకు భారం కాకుండా డీజిల్, పెట్రోల్,గ్యాస్ ధరలను జిఎస్టి పరిధిలోకి తీసుకురావాలని, అలాగే పెరిగినటువంటి డీజిల్ గెట్ పెట్రోల్ గ్యాస్ ధరలు తగ్గించాలని కార్మికుల అనేక పోరాటాలు చేసినప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి,మరి ఎందుకు ఈ రోజు జీవో నెంబర్ 21,31 తీసుకొని వచ్చి ఆటో కార్మికులకు ఫైర్ల రూపంలో పెద్ద ఎత్తున రేట్లు పెంచడం ఎంతవరకు సమంజసమని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రైవేట్ ఆటో ఫైనాన్స్ వలన ఆటో కార్మికులు అధిక వడ్డీలు చెల్లించలేక తిరిగి ఫైనాన్సులకి ఆటోలని అమ్ముకుంటున్నారని తక్షణమే ఆటో కార్మికులకు బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్నటువంటి ఆటో కార్మికుల వ్యతిరేక విధానాలను ఈనెల23 తేదీన అంబేద్కర్ భవన్ లో జరుగు ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నగర.9 వ మహాసభల్లో చర్చించి భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందించుకోవడం జరుగుతుందని,అందుకే కర్నూలు నగరంలో ఉన్నటువంటి ఆటో కార్మికులు పెద్ద ఎత్తున ఈ మహాసభలు విజయవంతం చేయడానికి ప్రతి కార్మికుడు క ృషి చేయాలని. వారు పిలుపునిచ్చారు. ఈ ,, ఏఐటీయూసీ నగర కార్యదర్శులు జి. చంద్రశేఖర్. ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఈశ్వర్ ఆటో వర్కర్స్ యూనియన్ ఆటో వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్షులు రాము తదితరులు పాల్గొన్నారు.

# తాళ్ళు పేడుతున్న మాధవరం తాండా గ్రామ గిరిజనులు.



**తాళ్ళతో ముడిపడిన తాండా ప్రజలు జీవితాలు.**

**దైనందిన జీవన అవసరాలకు తాళ్ళు అమ్మకే ఆధారం.**

**మంత్రాలయం జనవరి 21పల్లె వెలుగు** ప్రక ృతిలో దైనందిన మానవ జీవితం ఓ పోరాటం. బతుకు బాటలో జీవన పోరాటంతో ఎవరిదారి వారిదే. ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురు చూడకుండా స్వశక్తి పై ఆధారపడి జీవించడం కొందరి విధానం. ఈకోవకు చెందినవారే తాండాల గిరిజనులు ప్రజలు ఇక్కడి వారికి ప్రభుత్వాల ప్రోత్సాహకాలు గంగను కుసుమాలే. ఇక్కడి గిరిజనులకు తాళ్ళ తయారి మాత్రమే జీవనాధారం. తాండా గ్రామాలపై ప్రభుత్వ చిన్నచూపు...అధికారుల నిర్లక్ష్యం...జీవనాధారానికి బ్యాంకర్ల తిరస్కరణ వీరి దైనందిన జీవితాలకు ప్రతిబంధకాలైనాయి. కుటుంబ సభ్యుల ఆకలి తీర్చేందుకు ప్లాస్టిక్ సంచుల పోగులను తీసి ఆ వచ్చిన పోగులతో తాళ్ళుపేడి వాటిని సంతల్లో, గ్రామాల్లో అమ్మి అలా వచ్చిన పొట్టేలు నింపుకుంటున్న గిరిజన బతుకుల విధానం నుంచి రూపుదిద్దుకొందీ మానవీయ కథనం. మంత్రాలయం మండల పరిధిలోని మాధవరం తాండ, పరమాందొడ్డి , మారుమూల గ్రామాలు. ఆ గ్రామాల్లోని గిరిజనులకు ప్రభుత్వాలు ఉపాధి చూడకపోయినా ఈ గ్రామాలు గిరిజనులు వారికివారే సొంతంగా ఉపాధి అవకాశాలను కల్పించు కొన్నారు. గ్రామాల్లో తిరిగి పాత ప్లాస్టిక్ సంచులను సేకరించి వాటి పోగులను వేరుచేసి ప్లాస్టిక్ తాళ్ళను తయారుచేస్తున్నారు. ఈ గ్రామాలు గిరిజనులు క ృషిని బ్యాంకర్లు మాత్రం గుర్తించడం లేదన్న ఆరోపణలున్నాయి.ఈ కారణంగా ఈ గ్రామాలు గిరిజనులకు బ్యాంకుల రుణాలు ఎండమావులుగా మారాయి. ఈరెండు గ్రామాల్లో కనీసం 700 మందికి పైగా ఉన్నట్లు సమాచారం. ఇందులో 80 శాతం మంది ఇక్కడి గిరిజనులు తాళ్ళు తయారీపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. వీరు గ్రామాల్లో పట్టణాల్లో భావన నిర్మాణాల్లో వినియోగించిన కాలీ సిమెంటు సంచులను, రసాయన ఎరువుల కాలీ సంచులను కొనుగోలుచేసి వాటిని పోగులుగా విడదీస్తారు. ఈ పోగులను రాట్నంతో పురిపెట్టి తాళ్ళు తయారు చేస్తారు. ఇలా తయారు చేసిన తాళ్ళను మంత్రాలయం, ఎమ్మిగనూరు, కోసిగి, ఆదోని పట్టణాలు వారపు సంతల్లో విక్రయించి అలా వచ్చిన డబ్బును వారు తమ జీవన అవసరాలకు వినియోగించు కొంటున్నారు. ఓ మోస్తరు ఆర్థిక స్థాయి కలిగిన కొందరు తాండా వాసులు మంత్రాలయం, ఎమ్మిగనూరు, కోసిగి, ఆదోని పట్టణాల వారపు సంతల్లో విక్రయించగా వచ్చిన డబ్బును వారు దైనందిన జీవన అవసరాలకు వినియోగించుకుంటున్నారు. ఏ మాత్రం ఆర్థిక స్థాయి లేని గిరిజనులు కూలీపనులకు వెళ్ళి వచ్చిన డబ్బుతో పూటగడుపుకుంటున్నారు. ఈ తాండాల గిరిజనులకు ప్రభుత్వాలు సహకరించి బ్యాంకుల ద్వారా ఎలీలీణాలు మంజూరు చేయించగలిగితే ఇక్కడి ఈ కుటీరపరిశ్రమను అభివ ృద్ధి చేసినట్లు అవుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వాలు, అధికారులు కళ్ళు తెరిచి తాండా గ్రామాల జీవన విధానాలను మార్చేందుకు క ృషి చేయగలిగితే తాండా వాసులు జీవన విధానం గాడిలోపడే అవకాశాలుంటాయని చెప్పవచ్చు.

# అధికారుల సమన్వయంతో వసంత పంచమిని విజయవంతం చేద్దాం





**-భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలి.**

**-త్రాగునీరు, పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా చూసుకోండి.**

**-ఎమ్మెల్యే గిత్త జయసూర్య**

**కొత్తపల్లి: జనవరి 21 పల్లె వెలుగు** అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ఫిబ్రవరి 2 తేదిన జరిగే వసంత పంచమి వేడుకలను విజయవంతం చేద్దామని ఎమ్మెల్యే జయసూర్య సూచించారు. మంగళవారం మండలంలోని కొలనుభారతిదేవి. ఆలయ ప్రాంగణంలో దేవాదాయ శాఖ జిల్లా ఇన్చార్జీ అసిస్టెంట్ కమీషనర్ మోహన్, ఆలయ ఈఓ రామలింగరెడ్డిల ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాదాయశాఖ ఆధ్వర్యంలో ఫిబ్రవరి రెండవ తేదిన వసంత పంచమి వేడుకలు జరగనున్నాయన్నారు. ఈ వేడుకలు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. త్రాగునీరు పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా చేసుకోవాలని చెప్పారు. అదేవిధంగా కొలనును పూడిక తీసి భక్తులు స్నానాలు చేసేందుకు అనువుగా ఉంచాలన్నారు. ఆలయం చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడం, మహిళలకు మరుగుదొడ్లు, భక్తులకు క్యూలైన్ల ఏర్పాటు చేయాలని సూచించారు. శివపురం గూడెం నుంచి ఆలయం వరకు వాహనదారులకు ఇబ్బందులు లేకుండా రోడ్డుకిరువైపుల పిచ్చిమొక్కలు. చెట్లకొమ్మలు తొలగించాలని, రోడ్డుపై గుంతలు లేకుండా చూసుకోవాలన్నారు. ఆలయం సమీపంలో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆలయానికి త్రీపేస్ విద్యుత్ సరఫరా తెస్తామన్నారు. అటవీ శాఖ అధికారులు అందుకు సహకరించాలన్నారు. సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయాలని చెప్పారు. భక్తుల ప్రయాణార్థం అర్టీసీ అధికారులు బస్సు సౌకర్యం కల్పించాలని సూచించారు. ప్రతి శాఖ అధికారి వసంతపంచమి వేడుకలకు హాజరవ్వాలన్నారు. ప్రత్యేక సమావేశానికి హాజరు కాని అధికారులకు నోటీసులు జారీచేయాలని. సూచించారు. వసంత పంచమి వేడుకల పట్ల అలసత్వం వహించకుండా అధికారులు కలసికట్టుగా పని చేయాలన్నారు. అనంతరం చారుఘోషిని నది కొలను, పార్కింగ్ స్థలం, ఇతర పరిసరాలను పరిశీలించారు. ఈ సమావేశంలో ఆర్టీఓ నాగజ్యోతి, తహసీల్దార్ ఉమారాణి, ఎస్ఐ కేశవ, ఎంపీడీఓ మేరి, వైద్యుడు విజయేంద్ర, వెలుగు ఏపీఎం పుల్లయ్య, ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగేశ్వరమ్మ, సర్పంచు చంద్రశేఖర్ యాదవ్, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ వెంకటనాయుడు, అగ్నిమాపక శాఖ అధికారి బీముడు నాయత్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





## ఏపీ ప్రజలకు గుడ్‌న్యూస్.. ఇకపై బర్త్, డెత్ సర్టిఫికెట్లు ఈజీగా పొందొచ్చు..

**నంద్యాల రూరల్, జనవరి 21 పల్లె వెలుగు**

ఏపీ ప్రజలకు కూటమి సర్కార్ మరో గుడ్ న్యూస్ చెప్పింది. త్వరలో వాట్సాప్‌తో జనన, మరణ ధ ృవీకరణ పత్రాలు అందించేందుకు సన్నాహాలు చేస్తోంది. మొదట తెనాలిలో దీనిని ప్రయోగాత్మకంగా చేపట్టి.. పరిశీలించాలని నిర?యించింది. ఆ తర్వాత,.. దీనిని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ వెల్లడించారు. అమరావతిలో విజయానంద్ అధ్యక్షతన.. వాట్సాప్ గవర్నెన్స్, ఏపీ సీఆర్ఎస్ అమలుపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖలు సాంకేతికతను విస్త ృతంగా వినియోగించుకోవాలని, రియల్‌టైమ్‌లో సమాచారాన్ని సేకరించాలని సీఎం చంద్రబాబు గతంలోనే ఆదేశించారు. సమర్ధవంతమైన పాలన అందించేలా అన్ని శాఖల సమాచారాన్ని ఆర్టీజీఎస్ సమీక ృతం చేసి, మొత్తంగా పర్యవేక్షించాల్సి ఉంటుందని కూడా బాధ్యతలు ఫిక్స్ చేశారు. మొదట ప్రతిశాఖలో సమాచార సేకరణ జరగాలని, తర్వాత ఆ సమాచారాన్ని సమీక ృతం చేసుకోవాలని.. అంతిమంగా 'వాట్సప్ గవర్నెన్స్' ద్వారా అత్యుత్తమ సేవలు అందించాలని సీఎం నిర్దేశించారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత సరళతరం చేయాలనేది కూటమి ప్రభుత్వ ఆలోచన. అందులో భాగంగా వాట్సప్ గవర్నెన్స్ ద్వారా 150 రకాల సేవలు అందించాలనేది టార్గెట్‌గా పెట్టుకుంది. మొదట జనన, మరణ, కుల ధ ృవీకరణ పత్రాలతో ప్రారంభించి.. తర్వాత ఒక్కోశాఖను ఇందులోకి తీసుకురావాలని సర్కార్ ప్లాన్ చేసింది. ఇప్పటికే ప్రభుత్వ ఆఫీసుల్లో అన్నీ కంప్యూటరైజ్డ్ చేసి పేపర్ లెస్ వర్క్ ప్రారంభించిన కూటమి ప్రభుత్వం.. ఇక వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు పౌర సేవలు మరింత చేరువ చేయాలని చూస్తుంది. ప్రభుత్వ పథకాల అమలుకు కీలకమైన ఆధార్ సేవలను ప్రజలకు దగ్గరగా తీసుకెళ్లాలని చూస్తుంది. ఇందుకు అవసరమైన కిట్ల కొనుగోలు కోసం రూ.20 కోట్లు నిధులను సీఎం చంద్రబాబు మంజూరు చేశారు. మొత్తంగా.. ఏపీ సర్కార్ సరికొత్త టెక్నాలజీతో ప్రజలకు మరిన్ని సేవలు అందించబోతుంది.




## భూసేకరణ పనులు పూర్తి చేయండి

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**

**జాతీయ రహదారి భూసేకరణ పురోగతి పనులపై....అన్ని జిల్లాల కలెక్టర్లతో విసి ద్వారా సమీక్షించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ కావేటి విజయానంద్**

**కడప చీఫ్ బ్యూరో జనవరి 21: పల్లె వెలుగు** జిల్లాలో జాతీయ రహదారులకు సంబంధించి భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

మంగళవారం అమరావతి నుండి... జాతీయ రహదారి భూసేకరణ పురోగతి పనులపై .. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ కావేటి విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వర్చువల్ విధానంలో సమీక్షించారు.

ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి.. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తోపాటు.. జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డిఎఫ్ఓ వినీత్ కుమార్, రెవెన్యూ, జాతీయ రహదారి అధికారులు హాజరయ్యారు.

ఈ సందరరేగా విసి ద్వారా..రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ కావేటి విజయానంద్ మాట్లాడుతూ... జాతీయ రహదారి భూసేకరణకు సంబంధించి జిల్లాల్లో పెండింగ్ లో ఉన్న సమస్యలన్నిటిని ప్రాధాన్యత క్రమంలో త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు.

సిఎస్ విసి ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం జాతీయ రహదారులు నిర్మాణంకు ఎంతో ప్రాదాన్యతనిస్తున్న ద ృష్ట్యా జిల్లాలో నిర్మితమవుతున్న పలు ప్రాజెక్టుల జాతీయ రహదారుల భూసేకరణకు సంబంధించి అవరోధాలను అధికమించి పనులు వేగవంతం చేయాలన్నారు. దీనికి సంబంధించి రెవిన్యూ డివిజనల్ అధికారులు, తహశీల్దార్లు, జాతీయ రహదారుల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.జాతీయ రహదారి భూసేకరణ పనుల త్వరితగతిన పూర్తవడానికి ప్రత్యేక బ ృందాలుగా ఏర్పడి కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని పూర్తి చేయాలన్నారు. జాతీయ



రహదారి భూసేకరణ పెండింగ్ పనులు సంబంధిత ఆర్డీఓ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.టైటిల్ వివాదాలు,రెవిన్యూ భూ వివాదాలకు సంబంధించి ఓపెన్ ఫోరం ఏర్పాటు చేసి గ్రామాల వారిగా ప్రజలతో మాట్లాలి భూ సమస్యలను పరిష్కరించాలన్నారు.భూ సేకరణ చట్టం, పెండింగ్ ఆర్%ు%ఆర్ సమస్యలపై అధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఫిబ్రవరి చివరి నాటికల్లా భూసేకరణ పనులు అన్నింటిని పూర్తి చేస్తామని చీఫ్ సెక్రటరీకి జిల్లా కలెక్టర్ వివరించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు నేషనల్ హైవేస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటపతి, ఎన్ హెచ్ ఏ ఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ అశోక్ కుమార్, ఆర్ అండ్ బి ఈఈ నేషనల్ హైవేస్ విజయ్ భాస్కర్ రెడ్డి, పులివెందుల ఆర్డీవో చెన్నయ్య, జమ్మలమడుగు ఆర్డిఓ సాయి శ్రీ,,బద్వేల్ ఆర్డిఓ చంద్రమోహన్, కలెక్టరేట్ సెక్షన్ అధికారులు, తదితర అధికారులు, పాల్గొన్నారు.

## అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం ఇస్కాన్ వారి బహిరంగ ప్రకటన



**నంద్యాల ప్రతినిధి. జనవరి 21 . పల్లె వెలుగు** నంద్యాల మరియు నంద్యాల పట్టణ పరిసర ప్రజలందరికీ అంతర్జాతీయ క ృష? చైతన్య సంఘం (ఇస్కాన్) వారి బహిరంగ ప్రకటన. నంద్యాల పట్టణంలో ఇస్కాన్ వారి ప్రచార కేంద్రం పీజీ గర్ల్స్ హాస్టల్ సమీపంలో ఎస్బిఐ కాలనీలో రామాలయం ఎదురుగా ఉన్నది. నంద్యాలలో ఈ కేంద్రం మాత్రమే ప్రామాణిక ఇస్కాన్ కేంద్రం. ఇస్కాన్ మందిర నిర్మాణం పేరుతో నంద్యాల పట్టణంలో ఇస్కాన్ ప్రతినిధులమని చెప్పుకుంటూ కొంతమంది విరాళాల సేకరణ చేస్తున్నట్లు మా ద ృష్టికి వచ్చింది. నంద్యాలలో ఇస్కాన్ వారు ఇప్పటివరకు అధికారికంగా ఏ మందిర నిర్మాణాన్ని చేపట్టలేదు. కనుక ఇస్కాన్ వారు మందిర నిర్మాణం కోసం విరాళాలు సేకరణ చేయడం లేదు. కనుక ఇస్కాన్ భక్తుల వేషధారణలో ఇస్కాన్ వారు చేసేటువంటి కార్యకలాపాల వంటివి చేస్తూ నిధుల సేకరణ చేసే వారి నుండి జాగ్రత్త వహించండి. మీ వద్దకు ఎవరైనా ఇస్కాన్ పేరుతో విరాళాల సేకరణ కోసం వచ్చినట్లయితే వెంటనే నంద్యాల ఇస్కాన్ పర్యవేక్షకులు రఘువంశ రామదాస ప్రభు వారిని సంప్రదించండి. వారి మొబైల్ నెంబర్: 89774 88848

## తెలుగు కీర్తి "పురస్కారం అందుకున్న రచయిత కొప్పుల



**నంద్యాల ప్రతినిధి. జనవరి 21. పల్లె వెలుగు** కళావేదిక వారి ఆధ్వర్యంలో విజయవాడలో జరిగిన సాహితీ కార్యక్రమంలో నంద్యాలకు చెందిన వర్ధమాన రచయిత కొప్పుల ప్రసాద్ "తెలుగు కీర్తి" జాతీయ ప్రతిభ పురస్కారం మంగళవారం నాడు అందుకున్నారు .తెలుగు భాషాభివ ృద్ధికి, తెలుగు సాహిత్యానికి రచయిత క ృషిని గుర్తించి ఈ పురస్కారాన్ని కళావేదిక అధ్యక్షుడు కత్తి మండప్రతాప్ అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బోయి భీమన్న సతీమణి హైమవతి ,పాల్గొన్నారు .కొప్పుల ప్రసాదు ను శాలువా, మెమెంటో, పురస్కార ప్రశంసా పత్రంతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందరరేగా రచయిత కొప్పుల మాట్లాడుతూ తనకు తెలుగు భాష అంటే ఇష్టమని తన సాహితీ క ృషిని ఇలాగే కొనసాగిస్తానని పేర్కొన్నారు. రచయితను నంద్యాల సాహితీ మిత్రులు, సాహితీ సంఘాల ప్రతినిధులు , అంతర్జాతీయ శాస్త్రవేత్త రవీంద్రనాథ్, డాక్టర్ రవిక ృష?, డాక్టర్ ఉదయ శంకర్,డాక్టర్ సహదేవుడు, అన్నెం శ్రీనివాసరెడ్డి,నరేంద్ర, వివిధ కళాశాలల యాజమాన్యం, కాలేజీలెక్చరర్స్ ,అభినందనలు తెలిపారు.

## ఏపీలో దివ్యాంగ పింఛన్దారులకు వైకల్య నిర్ధారణ పరీక్షలు

**నంద్యాల రూరల్, జనవరి 21పల్లె వెలుగు** ఏపీలో దివ్యాంగుల పింఛన్ దారుల్లో అనర్హుల ఏరివేతలో భాగంగా మలివిడత చర్యలకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు ప్రారంభించింది. అంధత్వం, వినికిడి లోపం, కాళ్లు, చేతులు దెబ్బతినడంతో రూ.6 వేల పింఛన్ పొందుతున్న సుమారు 7 లక్షల మందికి తిరిగి వైద్య పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఒకటి, రెండు రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా 700 వైద్య బ ృందాల ద్వారా పరీక్షలు చేయనున్నారు.

## ఆంధ్రప్రదేశ్ లో డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటు చేయండి!

మాస్టర్ కార్డ్ సంస్థ 2024లో పూణేలో అత్యాధునిక టెక్ హబ్ ను ప్రారంభించిందని, అక్కడ 6వేల మంది సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారని తెలిపారు. సురక్షితమైన ఆన్‌లైన్ లావాదేవీల కోసం బయోమెట్రిక్ ప్రామాణీకరణతో సాంప్రదాయ వన్-టైమ్ పాస్‌వర్డ్‌లను భర్తీ చేస్తూ భారతదేశంలో పాస్‌కీ చెల్లింపు సేవలను ప్రారంభించినట్లు చెప్పారు. ప్రస్తుతం తమ కంపెనీకి కంపెనీకి ముంబై, హర్యానా, పూణే, వడోదరలో కార్యాలయాలు ఉన్నాయని అన్నారు. మాస్టర్‌కార్డ్ వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ, విద్య వంటి రంగాల్లో భారతదేశంతో సహా ప్రపంచవ్యాప్తంగా 1 బిలియన్ కొత్త వినియోగదారులు చేర్చడంతోపాటు, 50 మిలియన్ వ్యాపారాలను డిజిటల్‌గా శక్తివంతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. భారత్ లో పెరుగుతున్న క్రెడిట్ అవకాశాలను ఉపయోగించుకొని, భాగస్వాములతో కలిసి సేవలను విస్తరించేందుకు మాస్టర్ కార్డ్ ప్రణాళికలు రూపొందిస్తోందని తెలిపారు. తమ బోర్డు సభ్యులతో చర్చించి, ఎపిలో కార్యకలాపాల విస్తరణపై నిర?యం తీసుకుంటామని చెప్పారు.

# దావోస్‌లో రెండో రోజు దిగ్గజ కంపెనీల అధిపతులతో చంద్రబాబు బిజీ బిజీ

**నంద్యాల రూరల్, జనవరి 21 పల్లె వెలుగు**
రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా స్విట్జర్లాండ్‌లోని దావోస్ కి వెళ్లిన సీఎం చంద్రబాబు.. రెండో రోజూ వరుస సమావేశాలతో బిజీగా గడపనున్నారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్ లో జరుగుతోన్న ప్రపంచ ఆర్థిక సదస్సుకు వెళ్లిన ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తొలిరోజు పర్యటనలో పలువురు పెట్టుబడిదారులతో సమావేశమయ్యారు. ఇప్పుడు రెండూ రోజూ ప్రపంచ దిగ్గజ కంపెనీల అధిపతులతో వరుస సమావేశాలు నిర్వహించనున్నారు. అందులో భాగంగా 15కు పైగా సమావేశాల్లో వివిధ సంస్థల ప్రతినిధులతో చంద్రబాబు ముఖాముఖి భేటీల్లో పాల్గొననున్నారు. గ్రీన్ హైడ్రోజన్ – గ్రీన్ మాన్యుఫాక్చరింగ్, నెక్స్ట్ పెట్రోకెమికల్ హబ్, ఎనర్జీ ట్రాన్సిషన్, బ్లూ ఎకానమీ సదస్సు, రౌండ్ టేబుల్ వంటి సమావేశాలకు చంద్రబాబు హాజరుకానున్నారు. ఈ క్రమంలోనే సింగపూర్ డిప్యూటీ ప్రైమ్ మినిస్టర్ గాన్ కిమ్ యాంగ్, యూఏఈ ఎకానమీ మినిస్టర్‌తోనూ సీఎం ఈరోజు భేటీ కానున్నారు.

**పెట్టుబడులే లక్ష్యంగా చంద్రబాబు పర్యటన**

రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా దావోస్ వెళ్లిన సీఎం.. ఈ రోజు వెల్స్‌పన్ చైర్మన్ బీకే గోయింకా, ఎల్జీ కెమ్ సీఈవో షిన్ హక్ చియోల్, కార్ల్స్‌బెర్గ్ సీఈవో జాకబ్ ఆరుప్ ఆండర్సన్, టాటా సన్స్ అండ్ టాటా గ్రూప్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్, వాల్‌మార్ట్ ప్రెసిడెంట్–సీఈవో కాత్ మెక్‌లే, సిస్కో సీఈవో చుక్ రాబిన్స్, కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్ తదితరులతో పెట్టుబడులపై చర్చించనున్నారు. బ్లూమ్‌బెర్గ్ వంటి అంతర్జాతీయ మీడియా సంస్థలకు ఇంటర్వ్యూల ద్వారా రాష్ట్ర ప్రభుత్వ పాలసీలు, పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి వివరించనున్నారు.

**ప్రపంచ నాయకులుగా ఎదుగుతున్న తెలుగు వ్యక్తులు**

అంతకుముందు జ్యూరిచ్ తెలుగు కమ్యూనిటీ అధ్వర్యంలో నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్ కూడా భాగమయ్యారు. ప్రపంచ వేదికపై తెలుగు సంస్కృతి వ ృద్ధి చెందడం చూసి తన హ ృదయం గర్వంతో నిండిపోతోందని, విశేషమైన క ృషి, సూర్తితో ప్రపంచవ్యాప్తంగా ప్రగతిని సాధిస్తూ తెలుగు వ్యక్తులు



ప్రపంచ నాయకులుగా ఎదుగుతున్నారని సీఎం ఈ సందర్ఠరేగా కొనియాడారు. అనంతరం పారిశ్రామిక వేత్తలతో సమావేశమైన చంద్రబాబు బ ృందం.. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించింది. మాన్యుపాక్చరింగ్, ఆర్ అండ్ డి రంగాల్లో పెట్టుబడులను ఆహ్వానించడంతో పాటు.. భవిష్యత్తులో రానున్న పోర్టులు, విమానాశ్రయాల గురించి వివరించి పెట్టుబడులు పెట్టాల్సిందిగా చంద్రబాబు కోరారు. ఏపీని వర్క్‌ఫ్రం హోం హబ్‌గా మార్చడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, ఆ దిశగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని, కంపెనీలతో చర్చలు జరపాలని కోరారు.

# మంత్రి ఫరూక్ ను సన్మానించిన శ్రీకృష్ణ దేవాలయం సభ్యులు



**నంద్యాల ప్రతినిధి. జనవరి 21. పల్లె వెలుగు** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ని నంద్యాల శ్రీక ృష? దేవాలయం శ్రీక ృష? భగవాన్ సేవా సమితి తరపున మంత్రి ఫరూక్ ను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమానికి శ్రీక ృష? దేవాలయం అధ్యక్షులు పార్థసారథి క ృష? , ఉపాధ్యక్షులు విజయచంద్రుడు , సెక్రటరీ వాకా శివ శంకర్ యాదవ్ , దేవాలయ కమిటీ సభ్యులు అయినటువంటి కాళ్ళ మహేష్ జీనపల్లె వెంకటేష్ యాదవ్ , రామ్మోహన్ యాదవ్ , వాకా వరప్రసాద్ యాదవ్ , తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్ఎండి ఫరూక్ కి సంపూర? ఆయుఆరోగ్యాలు ఉండాలని శ్రీక ృష? పరమాత్ముని వేడుకుంటూ ఘనంగా సన్మానించడం జరిగినది.




# అన్నదాతల జీవితాల్లో వెలుగు నింపడమే లక్ష్యం





**వ్యవసాయాభివృద్ధి కోసమే సేంద్రియ ఎరువులు షణ్ముఖ ఆగ్రోటెక్ రైతు సదస్సులను సద్వినియోగం చేసుకోండి.**

**సిరివెళ్లన్యూస్: పల్లె వెలుగు** అధిక పంటల దిగుబడి పెంచేందుకు సేంద్రియ ఎరువులను వాడాలని షణ్ముఖ అగ్రిటెక్ సంస్థ ఏరియా సేల్స్ మేనేజర్ ఎం.నాగరాజు, , మార్కెటింగ్ ఇంచార్జి బిల్లా నవీన్ అన్నారు.రైతులు సేంద్రియ ఎరువులు వాడటం వల్ల భూమి సారవంతంగా తయారవ్వటమే కాక పంటలఅధిక దిగుబడి పేరిగి రైతన్నలు అధిక లాభాలు పొందవచ్చు అన్నారు. ఈ సందర్ఠరేగా మంగళవరం నెల్లూరుజిల్లా ఒజ్జిలి మండలం మన్నాలి గ్రామంలో రైతు సోదరులకు షణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ఆధ్వర్యంలోసేంద్రియ ఎరువులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్ఠరేగావారుమాట్లాడుతూషణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ సంస్థరైతుసో దరుల కు గత14సంవ త్సరాలుగానాణ్యమైన ఉత్పత్తు లనుఅందిస్తూ అధిక దిగుబడులు సాదించేలా క ృషి చేస్తున్నారని తెలిపారు.మాయొక్క ఉత్పత్తులైన వామ్ గోల్డ్, కింగ్ జైమ్, వసుధ గ్రాను లెస్,టెర్మినేటర్ 11,తేజస్వస్, తేజల్ ,మోక్ష ,గార్డియను, సూష్మ పోషకాలైన భాగ్య ,భాగ్యమ్యాక్స్, సేంద్రీయ ఎరువులైన కీ అంతగాకుండా జీవ సస్యరక్షకాలైన అలాగే ఏకలవ్య వాడి అధిక దిగుబడులు సాధించవచ్చునని రైతులకు తెలియచేసారు. రైతన్నలు రసాయనిక ఎరువులు వాడటం పూర్తిగా తగ్గించి సేంద్రియ ఎరువుల వినియోగం పెంచాలన్నారు. రసాయనిక ఎరువులు వాడటం వల్ల భూమిలో సారం తగ్గడంతో పాటు రైతులు ఎక్కువ పెట్టుబడి పెట్టాల్సి వస్తుందన్నారు. ఈ విషయం భూసార పరీక్షల్లో వెల్లడైందన్నారు కావున సేంద్రియ ఎరువులు వాడటం వల్ల రైతులకు తక్కువ పెట్టుబడి తో భూమిసారవంతంగాతయారవ్వడమే కాక పంట దిగుబడి అధికంగా వచ్చి రైతులు అధిక లాభాలు పొందుతారన్నారు.మంగళవరం మన్నాలి గ్రామం ఓజిలి మండలం వ్యవసాయ పంట పొలాల్లో పర్యటించి రైతులకు వరి, కురగాయల పంటల పై వచ్చే చీడపీడల గురించివివరించడం జరిగిందన్నారు. కంపెనీ ఉత్పత్తులను గురించిరైతులకు తెలియజేసారు. ఈకార్యక్రమంలో ఏరియా సేల్స్ మేనేజర్ ఎం.నాగరాజు సేల్స్ ఆఫీసర్ కె.రమేష్ , సీనియర్లు డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ బీ బిల్లా నవీన్ , ఫీల్డ్ స్టాఫ్ మునియ్య పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నలుపు సిరాతో రాసే చెక్కులు చెల్లవు.. ఆర్‌బిఐ క్లారిటీ




**నంద్యాల రూరల్, జనవరి 21 పల్లె వెలుగు** కొత్త ఏడాదిలో కొత్త రూల్.. ఆర్బీఐ కొత్త నిబంధనలు తీసుకొచ్చింది.. నలుపు సిరాతో రాసే చెక్కులు చెల్లుబాటు కావనే ప్రచారంపై ఆర్బీఐ స్పందించింది. ఆర్బీఐ పేరిట జరుగుతున్న ప్రచారం తప్పని, ఎలాంటి ఉత్తర్వులూ వెలువరించలేదని పేర్కొంది. చెక్కులపై రాతకు సంబంధించి ఆర్బీఐ ఇప్పటి వరకు ఎలాంటి మార్గదర్శకాలూ జారీ చేయలేదని స్పష్టంచేసింది.

# నంద్యాలను స్వచ్ఛ జిల్లాగా తీర్చిదిద్దండి





**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాలి**

ంం**నంద్యాల ప్రతినిధి. జనవరి 21. పల్లె వెలుగు** ):జిల్లాలో పారిశుధ్ధ్య కార్యక్రమాలు మొక్కుబడి రీతిలో కాకుండా ముమ్మరంగా చేపట్టి నంద్యాల జిల్లాను స్వఛ్ే జిల్లాగా తీర్చిదిద్దేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని ఎన్ఐసి వీడియో కాన‌ రేన్స్ హాల్ నుండి చెత్త సంపద తయారీ కేంద్రాలు, సామూహిక మరుగుదొడ్ల కాంప్లెక్సులు తదితర పారిశుద్ధ కార్యక్రమాలపై వీడియో కాన‌ రేన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా పంచాయతీ అధికారి జమీవుల్ల, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్ఠరేగా జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ స్వఛ్ే ఆంధ్ర – స్వఛ్ే దివస్ కార్యక్రమంలో భాగంగా నంద్యాల జిల్లాను స్వఛ్ే జిల్లాగా చూపించేందుకు నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి స్థాయిలో సాధించాలని పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలలో ఇంటింటి నుండి సేకరించిన చెత్తను తడి, పొడి చెత్తగా విభజించి చెత్త నుండి సంపద వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. చెత్త సంపద తయారీ కేంద్రాలు వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందుకు సంబంధించి పంచాయతీరాజ్ గ్రామీణ అభివ ృద్ధి శాఖ అధికారులు పూర్తిస్థాయి శ్రద్ధ పెట్టి సంపూర? పారిశుధ్యంపై ద ృష్టి సారించాలన్నారు. కొత్తపల్లి, సిరివెళ్ల, పాములపాడు, బండి ఆత్మకూరు మండలాలలో క్లోరినేషన్, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు శుభ్ర పరచడం తదితర పారామీటర్లలో వెనుకబడి ఉన్నారని పనితీరు మెరుగుపరచుకొని ప్రగతి చూపించకపోతే ఉపేక్షించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి స్వఛ్ే ఆంధ్ర కార్యక్రమానికి అధిక ప్రాధాన్యతనిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ విజన్ ను ద ృష్టిలో ఉంచుకుని ఈఓఆర్డీలు శ్రద్ధతో పారిశుధ్ధ్య కార్యక్రమాలను ముమ్మరం చేయాలన్నారు. పారిశుధ్ధ్య కార్యక్రమాలు చేపట్టకుండా అంకెల గారతో మభ్యపెడితే ఊరుకునేది లేదన్నారు. జిల్లాలో 417 సామూహిక మరుగుదొడ్ల నిర్మాణానికి గాను 192 పూర్తి అయ్యాయని, ఇంకా ప్రారంభించని 167, వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న సామూహిక మరుగుదొడ్ల నిర్మాణాలను త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలన్నారు. పూర్తి అయిన సామూహిక మరుగుదొడ్లను తాను స్వయంగా తనిఖీ చేస్తానని కలెక్టర్ తెలిపారు. అలాగే మంజూరైన సోకు పిట్ల నిర్మాణాలకు కూడా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 6000 రూపాయల యూనిట్ కాస్ట్ తో వ్యక్తిగత సోక్ పిట్ల నిర్మాణాల

## ఇవాళ ఆకాశంలో అద్భుతం

**నంద్యాల రూరల్, జనవరి 21 పల్లె వెలుగు : హైదరాబాద్: జనవరి 21**
ఆకాశంలో ఒక అదుతే మైన ఖగోళ ద ృశ్యం ఇవాళ రాత్రి కనిపించనుంది. గ్రహ సంయోగంగా పేర్కొనే ఈ దిగ్విషయం పలు గ్రహాల వరుస క్రమం ఏర్పడినప్పుడు సంభవిస్తుంది, ఈ ఖగోళ అదుతేం జరిగే సమయంలో యురేనాస్ నెప్ట్యూషన్లను వీక్షించడానికి బైనాక్యులర్లు టెలిస్కోపు లు అవసరమవుతాయి, ఆకాశంలో కనిపించే వీటి కదలిక మహా అదుతేంగా ఉంటుంది. మన సౌర వ్యవస్థలోని ఆరు గ్రహాలు అంగారక గ్రహం, బ ృహస్పతి, యురేనస్, నెప్ట్యూన్, శుక్రుడు, శని ఒక సరళ రేఖలోకి రానున్నాయి. ఈ అరుదైన గ్రహాల అమరిక రాబోయే కొన్ని వారాల పాటు కనిపించ నుంది. ఈరోజు ఈ అమరిక ప్రారంభమవుతుంది. ఈ అమరికను సూర్యాస్తమ యం అయిన 45 నిమిషాల తర్వాత వీక్షించవచ్చు.



# మాతృ శిశు మరణాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి





నంద్యాల ప్రతినిధి. జనవరి 21 . పల్లె వెలుగు ):నంద్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఆర్ వెంకటరమణ అధ్యక్షతన డాక్టర్ సి. సుదర్శన్ బాబు నోడల్ ఆఫీసర్ డాక్టర్ ప్రసన్న లక్ష్మి ఆధ్వర్యంలో ఎంసిహెచ్ బ్లాక్ నందు మాత ృ మరణాలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగజ్జనని నగర్, కొలిమిగుండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంల పరిధిలో జరిగిన మాత ృ మరణములపై మరియు మద్దూరు, గాజులపల్లి, గోస్పాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంల పరిధిలో జరిగిన శిశు మరణములపై సంబంధిత వైద్యాధికారులు సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశలు మరియు అంగన్వాడి వర్కర్ల సమక్షంలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో డాక్టర్ ఆర్ వెంకటరమణ మాట్లాడుతూ మాత ృ శిశు మరణాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మరియు గర్భవతులకు నిరీ?త సమయంలో వారికి అందవలసిన సేవలను అందిస్తూ టేక్ హెూమ్ రేషన్ దుర్వినియోగం చేయకుండా గర్భిణీ స్త్రీ తగిన పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డాక్టర్ పద్మజా గైనిక్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలలో రక్తహీనత నిర్మూలన కోసం పౌష్టికాహారం మరియు ఐరన్ మాత్రలు తూచా తప్పకుండా తీసుకోవాలని అలాగే ఐరన్ మాత్ర పై ఉండే అపోహలు వదిలి క్రమం తప్పకుండా వాడాలని సూచించారు. ఈ సమావేశంలో డాక్టర్ ఓ లలిత మాట్లాడుతూ కౌమార దశలో పెళ్లిళ్లు జరగకుండా అలాగే చిన్న వయసులో గర్భం దాల్చడం వలన బిడ్డకు జరిగే నష్టాల గురించి వివరించారు. ఈ సమావేశంలో డాక్టర్ అరుణ జ్యోతి మాట్లాడుతూ బిడ్డ ఆరోగ్యం కాపాడాలంటే సకాలంలో తల్లిదండ్రులు నిర?యం తీసుకొని వివిధ రకాల ఆస్పత్రులు తిరగకుండా వెంటనే ఒక ఆసుపత్రిలో అడ్మిట్ చేయాలని సూచించారు.

# అధ్వానమైన రహదారుల మరమ్మతులకు చర్యలు తీసుకోండి





కర్నూలు పల్లె వెలుగు ..నగరంలో అధ్వానంగా తయారైనా రహదారులకు మరమ్మత్తులు చేపట్టేందుకు అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన నెహ్రూ నగర్, రాధాక్రిష? థియేటర్ రోడ్డు, జమ్మిచెట్టు, వడ్డేగిరి, డాక్టర్స్ కాలనీ, తదితర ప్రాంతాల్లో కమిషనర్ పర్యటించారు. ఆయా కాలనీల్లో ధ్వంసమైన రహదారులు, మురుగు కాలువలను పరిశీలించి, అవసరమైన నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా గార్గేయపురం డంప్‌యార్డులో స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ చేస్తున్న డ్రోన్ సర్వేను కమిషనర్ అధికారులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో ప్రజారోగ్యధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, ఎస్.ఈ. జి.రాజశేఖర్, ఎంఈ సత్యనారాయణ, డిఈఈ క్రిష?లత, గంగాధర్, కార్పొరేటర్ ఫర్హాజ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల నందు నూతన వెల్‌నెస్ క్లినిక్‌ను ప్రారంభం




ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు




కర్నూలు పల్లె వెలుగు ..ఆంధ్రప్రదేశ్ స్వర? ఆంధ్ర విజన్ -2047ను రూపొందించిన, విక్షిత్ భారత్ ఫ్రేమ్‌వర్క్‌కు లో భాగంగా ఈ రోజు కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల నూతన వెల్‌నెస్ క్లినిక్‌ను %ఖవీజ% ప్రిన్సిపల్, డా. చిట్టి నరసమ్మ చేతుల మీదగా ప్రారంభించినట్లు తెలిపారు. ఆధునిక జీవనశైలి లో మధుమేహం, రక్తపోటు మరియు గుండె, స్థూలకాల కాయం, కిడ్నీ వ్యాధుల వంటి పరిస్థితుల ద ృష్ట్యా తమ ఆరోగ్యాన్ని చురుగ్గా నిర్వహించడానికి మరియు ముందస్తుగా వచ్చే అనారోగ్యా సమస్యలను నివారించడానికి ఈ ఒపి సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ప్రజలకు తెలిపారు. కమ్యూనిటీ మెడిసిన్ విభాగము లో ఉండే వైద్య సిబ్బంది మరియు వైద్య నిపుణులు, డైటీషియన్లు, మెడికల్ సోషల్ వర్కర్, నర్సింగ్ సిబ్బందితొ ఈ క్లినిక్ ఒపి 333 లో ప్రతి సోమవారం మరియు బుధవారం ఔట్ పేషెంట్ ఒపి సేవలు అందుబాటులో ఉంటాయి అని అన్నారు. ఈ కార్యక్రమానికి వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. చిట్టి నరసమ్మ, డిప్యూటీ సూపరింటెండెంట్, డా.శ్రీరాములు, సీఎస్ఆర్ఎంఓ, డా.వెంకటేశ్వరరావు, అడ్మినిస్ట్రేటర్, పి.సింధు సుబ్రహ్మణ్యం, %ఞావీ% విభాగాధిపతి, డా.సుధ కుమారి, %ఞావీ% ప్రొఫెసర్, సింధియా శుభప్రద, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.శివ బాల నగాంజన్, డా.కిరణ్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్, సావిత్రి బాయి, మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నట్లు, ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు, తెలిపారు.

# సంక్రాంతికి ఆర్టీసీ ఆదాయం 23 కోట్లు




విజయవాడ, చీఫ్ బ్యూరో జనవరి 21పల్లె వెలుగు రూ.23 కోట్లు దాటిన ఆర్టీసీ సంక్రాంతి ఆదాయము ఏ.పి.ఎస్.ఆర్.టి.సి చరిత్ర లో మునుపెన్నడూ లేని విధంగా 20. 01. 2025న రికార్డు స్థాయి లో రూ.23.71 కోట్ల ఆదాయాన్ని సాదించింది. అంతే కాకుండా ఈ సంవత్సరం సంక్రాంతి పండుగ రోజులలో మూడు సార్లు గతములో ఎన్నడూ లేని విధముగా రోజువారీ ఆర్టీసీ ఆదాయము రికార్డు స్థాయిలో రూ. 20 కోట్లు దాటినది. సాధారణ ఛార్జీలతోనే ప్రత్యేక బస్సులన్నీ నడుపుటవలన మరియు ప్రయాణికులు విశేషంగా ఆదరించడంవలన ఆర్టీసీ ఆదాయము రికార్డు స్థాయిలో సాధించినది.

ఈ సంవత్సరం సంక్రాంతి పండుగను పురష్కరించుకుని సంస్థ 7,200 బస్సులను నడుపుటకు కార్యాచరణ సిద్ధం చెయ్యగా ప్రయాణికుల అవసరాలకు అనుగుణముగా 9,097 బస్సులను నడిపినది. ఈ ప్రత్యేక బస్సుల ద్వారా సంస్థ రూ. 21.11 కోట్ల ఆదాయయము సముపార్జించినది.

సాధారణ ఛార్జీలతో ప్రత్యేక బస్సులు నడిపితే ప్రయాణీకులు ఆదరిస్తారనడానికి ఇదొక నిదర్శనం. ఈ సంక్రాంతికి ప్రయాణికులు వారి యొక్క ప్రయాణ వ్యయ భారాన్ని తగ్గించుకునేందుకు ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. బస్సులనే ఎంచుకున్నారు. ఇతర ప్రైవేటు వాహనాలు మరియు సొంత వాహనాల కంటే ఆర్టీసీకే మొగ్గు చూపారు.

ప్రయాణికులకు ముందస్తుగా బస్సులను అందుబాటులో ఉంచడం, నిర్వహణకు అవసరమైన అన్ని మౌలిక వసతులను కల్పించడం, సమర్ధవంతంగా నిర్వహించడంతో పాటు ఎప్పటికప్పుడు బస్సులను పర్యవేక్షించడం, ప్రయాణీకుల రద్దీకి అనుగుణంగా బస్సులను ఏర్పాటు చేయడం వల్లనే ఆర్టీసీ రికార్డు స్థాయి ఆదాయం సాధించగలిగింది. సంస్థలోని సిబ్బంది ముఖ్యంగా డ్రైవర్లు, కండక్టర్ల అంకితభావం, వారియొక్క క ృషి ఫలితంగానే ఈ సంక్రాంతి ప్రత్యేక సమయంలో ఈ ఘనత ఆర్టీసీ సాధించింది.

ప్రత్యేక సర్వీసుల పట్ల ప్రయాణికులు చూపించిన ఆదరణ ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. ఎప్పటికీ మరువలేనిది. మునుముందు కూడా ఇదే ఆదరణ ఆర్టీసీ పట్ల చూపిస్తారని పూర్తిగా విశ్వసిస్తూ, మరొక్కసారి ఆదరించిన ప్రయాణికులందరికీ ఆర్టీసీ ప్రత్యేక

# వాల్టా చట్టం వైసిపి నాయకులకే నా? టీడీపీ సానుభూతి పరులకు వర్తించదా?



మండలవైసీపీ నాయకుడు మండల అధ్యక్షులు గోపవరం అమర్నాథరెడ్డి,భూమా చెంచి రెడ్డి

దొర్నిపాడు జనవరి 21 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడు. మండలపరిధి లోని చాకరాజు వేముల గ్రామం లో గత 8సం క్రింద వైసీపీ సానుభూతి పరుడు తులసి రాముడు, వేసుకున్న మంచి నీటి బోరు వాల్టా చట్ట పరిధి లోకి వచ్చినప్పుడు ఆ చట్టం టిడిపి సానుభూతిపరులకు వర్తించదని వైసిపి నాయకులు అన్నారు సోమవారంమండల తహసీల్దార్ సుబద్ర తులసి రాముడుకు నోటీసు ఇవ్వడం ఎంత వరకు సమంజసమని వారు అన్నారు, గ్రామం లో టీడీపీ సానుభూతి పరులు ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్ట రాజ్యాంగ బోర్లు. వేసుకున్నారని. అవి. వాల్టా. చట్ట పరధిలో నీకి ఆ బోర్లు రావా లేక వారికి చట్టాలు వర్తించావ?అని ప్రశ్నించారు,గ్రామ పంచాయితీ బోరు సమీపంలో టీడీపీ సానుభూతి దారుని. బోరు ఉందని దాని పై చర్యలు తీసుకో వాలని కోరారు వైసీపీ నాయకుడు కాకర్ల చంద్ర మోహన్ నాయుడు మాట్లాడుతూ 200సం పురాతన భావి లో నీటి ఊటఉన్నందువలన గ్రామానికి నీటి సమస్య రాలేదన్నారు అయితే ఇటీవల చుట్టుపక్కల వేసిన బోర్లతో వచ్చే నీటి ఊట తగ్గిపోతుందన్నారు రాబోయే కాలంలో తాగునీటి సమస్య ఏర్పడే ప్రమాదం ఉందని ఆయన అన్నారు తాగునీటి సమస్యను అధికారులు పరిశీలిం చాలన్నారు, సమస్యపై వైసీపీ నాయకులు తహసీల్దార్ సుభద్ర కు ఫిర్యాదు చేశారు,. ఈకార్యక్రమం లోవైసీపీ మండలఅధ్యక్షుడు బత్తుల నాగేశ్వర్ యాదవ్ శ్రీనివాస రెడ్డి,వైసీపీ. నాయకులు పాల్గొన్నారు

# బాల అకాడమీ మాధవీలత కి ఘన సన్మానం

నంద్యాల ప్రతినిధి. జనవరి 21 . పల్లె వెలుగు ):దక్షిణాది ప్రైవేటు ఉపాధ్యాయుల అధ్యాపకుల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు నంద్యాలకు చెందిన బాల అకాడమీ విద్యా సంస్థ ప్రధానో పాధ్యాయులు ఎంపిక అవ్వడం జరిగినది. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా గుంటూరులో 2025 జనవరి 19వ తేదీన ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు చేతుల మీదుగా సావిత్రిబాయి పూలే జాతీయ ప్రతిభా అవార్డును ఎం.మాధవీ లత కి అందజేయడం జరిగినది. ఈ సభలో ప్రముఖులైన మాలినేని పెరుమాళ్ళు చైర్మన్ మాలినేని గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్, అంగలకుదురు గాయత్రీ దేవి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ గుంటూరు,ఎం. వెంకటేశ్వర్లు ( స్టేట్ ప్రెసిడెంట్,యుటిఎఫ్), కె.వసుంధర (ప్రొఫెసర్ బయోటెక్నాలజీ) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నంద్యాల మిషన్ పింక్ హెల్త్ డాక్టర్లు, ప్రైవేట్ స్కూల్ అకోషియేషన్ మిత్రులు, బంధువులు, శ్రేయోభిలాషులు, మరియు విద్యార్థినీ,విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయబృందం ఎం.మాధవీలత కి ప్రత్యేకమైన అభినందనలను తెలియజేసి సన్మానించడం జరిగినది



నేటి స్త్రీ సాధికారతకు ఎం.మాధవీలత ఒక స్ఫూర్తిగా నిలిచారని ఇంకా ఎన్నెన్నో విజయాలను సాధించాలని తెలియజేశారు.



# విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు చెప్పినమాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు..

**విశాఖ స్టీల్ ప్లాంట్ కు నిధులు సాధించడం కూటమి ప్రభుత్వం సాధించిన గొప్ప విజయం..**
**దేశ ఆర్థిక ప్రగతికి విశాఖ స్టీల్ దోహదం చేసింది..**
**సిఎం చంద్రబాబు ప్రయత్నం, వత్తిడి ప్రజల మనోభావాలను బలంగా వినిపించడం వల్లే ఇవాళ స్టీల్ ప్లాంట్ కు జవసత్వాలు..**
**ఆరు నెలల్లోనే రాజధాని నిర్మాణం కోసం, పోలవరం నిర్మాణం కోసం కేంద్రం నుంచి నిధులు సాధించిన ఘనత కూటమి ప్రభుత్వనిదే.**
**ఎపి పారిశ్రామిక వృద్ధికి గమ్యం అని కేంద్రం నమ్ముతుంది..**
**చంద్రబాబు హయాంలో ఈ ఐదేళ్లలో రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు వెళ్తోంది.**
**కేంద్ర ప్రభుత్వానికి ఉక్కుశాఖా మంత్రికి ధన్యవాదాలు..**
**రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి.**



**ఏలూరు, చీఫ్ బ్యూరో జనవరి, 21 పల్లె వెలుగు** విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ నిరోధించడం కూటమి ప్రభుత్వం సాధించిన చారిత్రాత్మక విజయమని రాష్ట్ర గ ృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. ఏలూరు కలెక్టరేట్ వీడియో కానారేన్స్ హాల్ లో మంగళవారం పాత్రికేయుల సమావేశంలో మంత్రి పార్థసారథి మాట్లాడుతూ 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యంతో లక్షకు పైగా ప్రజలకు ఉపాధి అందిస్తూ, 22 వేల ఎకరాలలో నిర్మించిన విశాఖ ఉక్కు కర్మాగారం తెలుగు ప్రజల సెంటిమెంట్ అన్నారు. విశాఖ ఉక్కు- ఆంధ్రుల హక్కు అంటూ తెలుగు ప్రజల పోరాట ఫలితంగా ఏర్పడిందని, ఈ ఉద్యమంలో 30 మంది తమ ప్రాణాలను త్యాగం చేశారన్నారు. విశాఖ ఉక్కు ఉద్యమం ఆ రోజుల్లో అతి పెద్ద ఉద్యమమన్నారు. 1992 లో ప్రారంభమైన విశాఖ ఉక్కు కర్మాగారం దేశ ఆర్థిక ప్రగతికి ఎంతగానో తోడ్పడుతుందన్నారు. ఎంతో గొప్ప టెక్నాలజీ తో, నైపుణ్యం కలిగిన కార్మికులతో ప్రగతిపథంలో నడిచిన విశాఖ ఉక్కు ను కేంద్రప్రభుత్వంలో ఎకనామిక్ అఫైర్స్ కమిటీ నష్టం వస్తున్నదన్న కారణంతో నూరుశాతం ఈక్విటీ షేర్లు ఉపసంహరణకు ప్రయత్నించిందన్నారు. ఆ సమయంలో ఉత్తరాంధ్ర ప్రజలు, తెలుగుదేశం, జనసేన, విశాఖ ఉక్కు కార్మికులు వ్యతిరేకించారన్నారు. విశాఖ ఉక్కు ఉద్యోగులు 1500 రోజులపాటు చేసిన ఉద్యమం చారిత్రాత్మకంగా నిలిచిపోతుందన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ కారణంగా లక్ష ఉద్యోగ కుటుంబాలు రోడ్డున పడతాయని, కేంద్ర ప్రభుత్వం తన నిర?యం విరమించుకోకుంటే సదరు విశాఖ ఉక్కు కర్మాగారాన్ని రాష్ట్ర ప్రభుత్వం నడపాలని 2021లో లోకేష్ ఉద్యమం చేశారన్నారు. గత ప్రభుత్వ హయాంలో పార్లమెంట్ లో 22 ఎంపీల బలమున్న వైఎస్ఆర్సిపి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం మెడలు వంచుతామని ప్రగల్భాలు పలికి, ఎన్నో సార్లు ఢిల్లీ పర్యటనలు చేసి, రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టి తమ స్వంత ప్రయోజనాలు నెరవేర్చుకున్నారన్నారు. గత 6 నెలల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఆంధ్రుల సెంటిమెంట్ వివరించి విశాఖ ఉక్కు కర్మాగారంపై కేంద్ర ప్రభుత్వం నిర?యాన్ని పునరాలోచించాలన్న విషయంపై ప్రధానమంత్రి, హెూమ్ మంత్రి, ఉక్కు పరిశ్రమల శాఖల మంత్రిని కలిసి విజ్ఞప్తి చేసి ప్రభుత్వాన్ని ఒపించి విశాఖ స్టీల్ కు 11 వేల 440 కోట్ల రూపాయలతో ప్రత్యేక ఆర్థిక ప్యాకేజి ని సాధించారన్నారు. అంతేకాక అమరావతి నిర్మాణానికి కూడా 31 వేల కోట్ల రూపాయలు సాధించారని, వాటితో పాటు పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పరుగులెత్తించడంతోపాటు ప్రాజెక్ట్ నిర్మాణానికి 12 వేల 500 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం సాధించడం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంతో కేంద్ర ప్రభుత్వం నమ్మకానికి తార్కాణమన్నారు. రాష్ట్ర ప్రజలపై, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పాలనా దక్షతపై నమ్మకంతో ఇటీవల విశాఖపట్టణంలో 2.08 లక్షల కోట్ల రూపాయల పెట్టుబాటులతో వివిధ పనులకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శంఖుస్థాపనలు చేయడం, పారిశ్రామిక పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ సరైన గమ్యమని ప్రధానమంత్రి నమ్మకానికి నిదర్శనమన్నారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వ సమయంలో ఆర్థిక విధ్వంసానికి పాల్పడిందని, కేంద్ర ప్రభుత్వముతో రాష్ట్ర ప్రయోజనాలకోసం పోరాడకుండా తమ స్వంత ప్రయోజనాలకోసం పాటుపడిందన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ విషయంలో కేంద్ర ప్రభుత్వం తన నిర?యాన్ని పునరాలోచించి, 11 వేల 400 కోట్ల రూపాయల ప్రత్యేక అందించినందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ , హెూమ్ మంత్రి అమిత్ షా, ఉక్కు శాఖ మంత్రికి పార్ధసారధి క ృతజ్ఞతలు తెలిపారు. ఆనాడు 1999లో కూడా నాటి వాజ్ పాయ్ ప్రభుత్వాన్ని ఒప్పించి విశాఖ స్టీల్ కు ఆర్థిక ప్యాకేజీ తెచ్చి ఉపిరి పోసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికే దక్కుతుందన్నారు. నేడు మళ్ళీ ప్రధాని మోడీ గారికి ఆంధ్రుల సెంటిమెంట్ వివరించి, ప్రైవేటీకరణ ఆపించి, ఆర్థిక ప్యాకేజీ వచ్చేలా చేసిన సిఎం శ్రీ నారా చంద్రబాబునాయుడు వారికి కూడా ప్రత్యేక అభినందనలు, క ృతజ్ఞతలు తెలియజేస్తు న్నాన్నారు. సమావేశంలో ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధ క ృష?య్య (చంటి), ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్, ప్రభ ృతులు పాల్గొన్నారు.

# రైతులకు నష్టం కల్గించం...నీళ్లు పారించుకోండి.

**అటవీ భూములను ఇబ్బందులు కల్గించవద్దు.**

**పైపులైన్లు భూమిలో కాకుండా పైన వేసుకోండి.**



**నంద్యాల ప్రతినిధి. జనవరి 21 . పల్లె వెలుగు** నంద్యాల,మహానంది,బండి ఆత్మకూరు గ్రామాలకు చెందిన రైతులకు నష్టం కల్గించం..అటవీ భూములను ఇబ్బందులు కలిగించకుండా నీళ్లు పారించుకోవచ్చని అటవీ శాఖ అధికారులు సానుకూలంగా స్పందించారని సీనియర్ న్యాయవాది తాతి రెడ్డి తులసిరెడ్డి పేర్కొన్నారు.హైవే సమీపంలోని ఫారెస్ట్ కంజర్వేటర్ కార్యాలయంలోని అటవీ సంరక్షణ అధికారి క ృష?మూర్తి తో రైతులు పడుతున్న ఇబ్బందులపై చర్చించారు.అటవిభూములకు ఇబ్బందులు కలిగించకుండా పైపులు కనిపించేవిధంగా ఏర్పాటు చేసుకోవాలని రైతులకు ఇబ్బందులు కలిగించమని పేర్కొన్నారు.ఈ సందరరేగా తులసి రెడ్డి మీడియా తో మాట్లాడుతూ నంద్యాల,మహానంది,బండి ఆత్మకూరు ప్రాంతాల్లో కొందరు రైతులు పట్టా భూములకు తెలుగుగంగ నుంచి పైపులు వేసుకొని నీటిని పారించుకునేవారన్నారు.ఇటీవల కొందరు ఫారెస్ట్ అధికారులు పైపులను తొలగించడంతో రైతులు ఇబ్బందులు పడ్డారని అన్నారు.రైతుల కు నీరు లేకపోతే చేలా నష్టపోతారని అటవీ సంరక్షణ అధికారి ద ృష్టికి తీసుకొని వచ్చానని అన్నారు.అటవీ భూముల్లో కొందరు రైతులు భూమిలోపల పైపు లైన్లు అనుమతులు లేకుండా వేయడంతో తొలగించామని,రైతులకు ఇబ్బందులు లేకుండా అటవీ భూముల్లో పైపు లైన్లు కనిపించేవిధంగా రైతులు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారన్నారు.తెలుగుగంగ నుంచి నీళ్లు పారించుకునే రైతులు అధికారులకు ఇబ్బంది లేకుండా భూమిపై పైపులు వేసుకోవాలని అన్నారు.రైతన్నల సమస్యలు ఏవైనా ఉంటే తన ద ృష్టికి తీసుకొని రావాలని అన్నారు.

# ముంబైలో వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజా పంపిణీ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ అధ్యయన పర్యటన

**పర్యటన లో పాల్గొన్న ఎం.పి బస్తిపాటి నాగరాజు**




**కర్నూలు పల్లె వెలుగు** ...మహారాష్ట్ర రాష్ట్ర రాజధాని ముంబైలో మంగళవారం వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజా పంపిణీ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ అధ్యయన పర్యటన నిర్వహించింది.. ఈ పర్యటన లో కమిటీ సభ్యుడైన కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు పాల్గొన్నారు..పర్యటన లో భాగంగా కమిటీ ఛైర్మన్ కనిమొళి కరుణానిధి అధ్యక్షత న కమిటీ సభ్యులు ముంబైలో ప్యాక్ చేసిన వస్తువులను నియంత్రించడం, బేబీ ఫుడ్స్ మరియు ఇతర ఆహార పదార్థాలలో చక్కెర కంటెంట్పై ద ృష్టి సారించడంపై సమావేశం నిర్వహించారు.. ఈ సమావేశంలో ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, డిపార్ట్మెంట్ ఆఫ్ కన్స్యూమర్ అఫైర్స్, పెప్సికో ఇండియా, కోకా-కోలా ఇండియా, నెస్లే ఇండియా, డానోన్ ఇండియా, మోండెల్జ్ ఇంటర్నేషనల్ (ఇండియా) మరియు అబాట్ ఇండియా ప్రతినిధులు పాల్గొన్నారు..

# జాతీయ రహదారుల భూసేకరణను పూర్తి చేయండి





**నంద్యాల ప్రతినిధి. జనవరి 21 . పల్లె వెలుగు** ):రాష్ట్రంలోని వివిధ జాతీయ రహదారుల ప్రాజెక్టుల నిర్మాణం, విస్తరణకు అవసరమైన భూసేకరణను పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లు మరియు జెసి లతో పాటు రెవెన్యూ, అటవీ,నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులతో వీడియో కానారేన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ లోని వీడియో కానారేన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి. విషు?చరణ్ పాల్గొన్నారు.ఈ సందరరేగా సీఎస్ మాట్లాడుతూ.. జాతీయ రహదారుల వంటి ప్రాధాన్య రహదారుల నిర్మాణం, విస్తరణకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి సంబంధిత నిర్మాణ సంస్థలకు సకాలంలో అందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్లు, జేసీలను ఆదేశించారు. అనంతరం జిల్లాల వారీగా కలెక్టర్లు, జేసీలతో జాతీయ రహదారులకు సంబంధించి పెండింగ్లో ఉన్న భూసేకరణ, అటవీ అనుమతులపై సీఎస్ విజయానంద్ సమీక్షించారు. భూసేకరణకు సంబంధించి నిబంధనల ప్రకారం రైతులకు పరిహారం అందించాలని, భూసేకరణ ప్రక్రి యను సకాలంలో పూర్తి చేసి ఆయా నిర్మాణ సంస్థలకు ఇవ్వాలని స్పష్టం చేశారు. రెవెన్యూ, అటవీ, టీఆర్ అండ్బీ, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా, రోడ్ ట్రాన్స్పోర్ట్ అండ్ హైవేస్ మినిస్ట్రీ ఆఫ్ అధికా రులు సమన్వయంతో పనిచేసి సకాలంలో పలు సమస్యలను పరిష్కరించాలని విజయానంద్ సూచించారు.

# రాయితీలకు ఈ-పంటనే ప్రామాణికం

**బహుళ పంటలతో రైతులకు లాభాలు...**

**వెలుగోడు జనవరి 21 పల్లె వెలుగు :** వెలుగోడు మండలం మాధవరం మోత్కూరు గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రబీ సీజన్ లో మండల పరిధిలోని రైతులందరూ పంట నమోదు చేసుకోవాలని, తద్వారా ప్రభుత్వం అందించే రాయితీలకు అర్హులవుతారని అన్నారు.ఏకపంట కాకుండా బహుళ పంటలు వేసుకోవడం వలన రైతులకు ఆర్థికంగా లాభాలు ఉంటాయని ఏవో తెలిపారు. మినుము పంటలో పల్లాకు తెగులు ఉద ృతి ఉన్నచోట సస్యరక్షణ చర్యలు చేపట్టాలని, వరి పంట సాగులో సూడోమోనస్ బయోఫస్టిసైడ్ పిచికారి చేసుకోవడం వలన నెల రోజుల నుంచి సంక్రమించే తెగుళ్ల 20 నుంచి 30 రోజుల పాటు తగ్గించుకోవచ్చునని అన్నారు. నార కొసలు తుంచి నాటుకోవడం వలన కాండం తొలుచు పురుగు ఉధ ృతిని తగ్గించుకో వచ్చునని, అంతే కాకుండా పిలకలు అధికంగా రావడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సుధారాణి గ్రామ సెరికల్చర్ సహాయకులు నాగలింగం పలువురు రైతులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు





**కర్నూలు పల్లె వెలుగు** ... ఈ నెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని, కర్నూలు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు ఆదేశాల మేరకు, మంగళవారం స్థానిక ప్రభుత్వ టౌన్ మోడల్ కళాశాలలో విద్యార్థులకు వ్యాస రచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఓటు హక్కు ప్రాముఖ్యత అంశం మీద వ్యాస రచన పోటీ, భారతదేశ ఎన్నికల మరియు ప్రజాస్వామ్యం నందు యువత పాత్ర అంశంపై విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ప్రతిభా కనబరిచిన విద్యార్థులు, ఈ నెల 23వ తేదీ జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనున్నారు. 25వ తేదీ జాతీయ ఓటర్ల దినోత్సవం నాడు ఉన్నతాధికారులచే విజేతలు బహుమతులు, ప్రశంస పత్రాలు అందుకోనున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ డబ్లూ.ధనుంజయ, అధ్యాపకులు జావా గంగాధర్, జ్ఞానేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# రూ.1.46 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి





## కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తుందన్న మంత్రి నిరుపేద రోగులకు సకాలంలో సీఎంఆర్ఎఫ్ నిధులు విడుదల చేస్తున్నామన్న మంత్రి కొలుసు పార్థసారథి

ఏలూరు/(ముసునూరు), చీఫ్ బ్యూరో జనవరి 21: పల్లె వెలుగు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్ద పీట వేస్తుందని గ ృహ నిర్మాణ శాఖ,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. మంగళవారం ముగ్గురు లబ్దిదారులకు వైద్య ఖర్చుల నిమిత్తం 1.46 లక్షల రూపాయల విలువైన చెక్కులను అందజేశారు.ముసునూరు మండలము గుడిపాడు గ్రామానికి చెందిన ఎమ్,అంజయ్య,మరియు అక్కిరెడ్డిగూడెం, చెక్కపల్లి గ్రామానికి చెందిన ఇరువురు గతంలో వైద్యం చేసుకొని ముఖ్యమంత్రి సహాయ నిధిని రాష్ట్ర మంత్రిని కోరగా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంగళవారం సాయంత్రం బాధితులకు సుమారు రూ,1లక్ష,46 వేల విలువచేసే చెక్కులను భాదితులకు అందజేశారు.

ఈ సందరరేగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సంపూర? ఆరోగ్యంతో ఉండాలనే సంకల్పంతో ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూనే .. మరో పక్క హార్ట్, కేన్సర్, కిడ్నీ వంటి ప్రాణాంతక వ్యాధులతో బాధపడే నిరుపేద రోగులకు వైద్య ఖర్చుల భారం పడకుండా సకాలంలో సీఎంఆర్ఎఫ్ ఫండ్ కింద నిధులు విడుదల చేస్తోందని తెలిపారు.అంతే కాకుండా ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ఆపరేషన్ల నిమిత్తం సమయానికి ఎల్ఓసీలు అందజేస్తూ వారి ప్రాణాలను కాపాడే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఇది ప్రజల ప్రభుత్వమని, ప్రజల కష్టాల్లో అండగా నిలిచే నిజమైన మానవీయ ప్రభుత్వమని పేర్కొన్నారు.బడుగు బలహీన వర్గాలకు పేద ప్రజలకు పూర్తి ఆరోగ్య భద్రత మా ప్రభుత్వానిదని మంత్రి అన్నారు పేద ప్రజలు కొన్ని కొన్ని రోగాలకు ఆరోగ్య శ్రీ ఉన్నప్పడికి తెలియక ఆరోగ్య శ్రీ లేని హాస్పటల్లో వైద్యం చేసుకోవడంతో ఆర్థికంగా నష్టపోతున్న ప్రతీ ఒక్కరికీ ముఖ్యమంత్రి సహాయనిది నుండి ఆర్థిక సహాయం అంద చేసి అన్ని విధాలుగా ఆదుకొని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుందన్నారు. గత 4 నెలల క్రితం వైద్యం చేసుకున్న ప్రతీ ఒక్కరూ సిఎమ్ఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం పొందవచ్చునన్నారు. పేద ప్రజలు డబులేు లేక వైద్యనికి దూరం అవ్వకూడదని అన్ని రకాల రోగాలను ఆరోగ్య శ్రీ లో ప్రభుత్వం పొందుపరిచామని దాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. గత ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి తుంగలో తొక్కిందని ముఖ్యమంత్రి సహాయ నిధినుండి ఒక్క చెక్కును కూడా పేద ప్రజలకు అందజేయలేదన్నారు.ప్రజలు తమపై నమ్మకం ఉంచి అందించిన విజయాన్ని బాధ్యతగా భావిస్తున్నామన్నారు. ప్రజల ఆశలు , ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయడు క ృతనిశ్చయంతో ఉన్నారన్నారు పేదలకు పెన్షన్ ను 3 వేల నుండి 4 వేల రూపాయలకు పెంచడమే కాక 3 నెలల బకాయిలను కూడా జులై, 1వ తేదీనే అందించారన్నారు. కార్యక్రమంలో అధికారులు తెలుగుదేశం, జనసేన,భాజపా, నాయకులు,రఘు, గణేష్, అది,బుజ్జియ్య,వెంకటేశ్వరరావు, ఎన్, సత్యం, స్థానిక ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## జనసేనకు గుడ్ న్యూస్... గాజు గ్లాసు గుర్తు రిజర్వ్ చేసిన ఎన్నికల సంఘం

పవన్ కల్యాణ్ నాయకత్వంలోని జనసేన పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం శుభవార్త చెప్పింది. జనసేనకు గాజు గ్లాసు గుర్తును రిజర్వ్ చేస్తున్నట్టు వెల్లడించింది. ఈ మేరకు జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ కు ఈసీ లేఖ పంపింది. తాజా ప్రకటనతో, కేంద్ర ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన పార్టీగా జనసేన అవతరించింది. ఇకపై గాజు గ్లాసు గార్తు జనసేనకు శాశ్వతంగా సొంతమైంది.

గత సార్వత్రిక ఎన్నికల్లో 100 శాతం స్ట్రయిక్ రేట్ తో జనసేన పార్టీ రికార్డు స ృష్టించింది. పోటీ చేసిన 21 అసెంబ్లీ స్థానాల్లోనూ, రెండు ఎంపీ స్థానాల్లోనూ విజయభేరి మోగించింది. ఈ నేపథ్యంలో, ఈసీ రికగ్నైజ్డ్ పార్టీగా నిలిచిన జనసేన పార్టీ... గాజు గ్లాసు గుర్తును శాశ్వతంగా సొంతం చేసుకుంది.

## జిల్లాలో పశు రైతుల కోసం ఉచిత పశు వైద్య ఆరోగ్య శిబిరాలు :జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం: చీఫ్ బ్యూరో జనవరి 21 పల్లె వెలుగు జిల్లాలోని పశు రైతుల కోసం జనవరి 31 వరకు ఉచిత పశు వైద్య ఆరోగ్య శిబిరాలను అందుబాటులో ఉంచినట్టు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు జిల్లాలో జనవరి 31 వరకు జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉచిత పశు ఆరోగ్య శిబిరాల్లో పశువులకు వైద్య చికిత్సలు, గరోకోస వ్యాధులు చికిత్స, వ్యాధి నిరోధక టీకాలు, నట్టల నివారణ మందులు పంపిణీ, పశు వ్యాధి నిర్ధారణ పరీక్షలు శాస్త్రీయ యాజమాన్యం పై అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని పశు రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# మాతృ మరణాలపై సమీక్ష సమావేశం





## జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి శాంతికళ

కర్నూలుపల్లె వెలుగు .....జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయములో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి %జూ%.శాంతికళ ఆధ్వర్యం లో “మాత ృ మరణాలపై సమీక్ష సమావేశం (%వీణూ=%)” మరియు “జిల్లా స్థాయి సమగ్ర గరస్రావ సంరక్షణ కమిటీ సమావేశం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో కలుదేవకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రము పరిధిలోని తల్లులలో కర్నూలు జెమ్ కేర్ కామినేని ప్రైవేటు ఆసుపత్రి నందు ఒకరు, ఇంకొకరు ఎమ్మిగనూరు పట్టణంలోని ప్రైవేటు ధీరన్ మెడికల్ ఆసుపత్రి నుండి కర్నూలు కు రెఫెర్ చేయగా మార్గమధ్యమంలో చనిపోవడము జరిగినది ఇవి నవంబర్ మరియు డిసెంబర్ మాసాలలో సంభవించిన మాత ృ మరణము పై సమీక్ష నిర్వహించినారు. క్షేత్ర స్థాయిలోని సిబ్బంది ఆశా,ఆరోగ్య కార్యకర్త మరియు వైద్యాధికారులు రక్తహీనతగల గరవేతులను తొందరగా గుర్తించి వారికి సరైన సమయంలో సమయానుసార వైద్య సేవలు అందించినట్లయితే తల్లుల మరణాల శాతం తగ్గించవచ్చని కమిటీ నిర్ధారించింది. ఒకవేళ ఆ గరవేతులను అదిక రక్త పోటు ఉన్నట్లు గుర్తించినట్లు అయితే ఆరోగ్య కార్యకర్త, పర్యవేక్షులతో ట్రాక్ చేసి సమీప సామాజిక ఆరోగ్య కేంద్రం , ఏరియా ఆసుపత్రులు, ప్రభుత్వ సర్వ జన వైద్య శాలకు 108 ద్వారా వెంటనే తరలించి చికిత్స అందించినట్లయితే మాతా శిశు మరణాలను తగ్గించవచ్చని, గరవేతుల కుటుంబ సభ్యులు కూడా గరవేతుల చికిత్స పై అవగాహన కల్పించాలని కమిటీ నిర్ధారించింది.అనంతరం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి %జూ%.శాంతికళ మాట్లాడుతూ గ్రామస్థాయిలో మహిళా ఆరోగ్య కార్యకర్తలు మరియు పర్యవేక్షకులు రక్తహీనత మరియు కుటుంబ నియంత్రణ పద్దతుల గురించి అవగాహన కార్యక్రమాలు కల్పించాలని ఆదేశించినారు. ఈ మాత్రుమరణలు నివారణ కొరకు కర్నూలు జెమ్ కేర్ కామినేని ప్రైవేటు ఆసుపత్రి మరియు ఎమ్మిగనూరు పట్టణంలోని ప్రైవేటు ధీరన్ మెడికల్ ఆసుపత్రి వైద్యులను ఈ సమీక్షకు పిలిపించి తగు సూచనలు అందజేయడమైనది, ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ కోఅర్డినేటర్ హెల్త్ సర్వీసెస్ డాక్టర్,మాధవి , ,డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్.సత్యవతి , జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి డాక్టర్.నాగప్రసాద్ .కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి గైనకాలజి ప్రొఫెసర్ డాక్టర్ పద్మజ , ప్రొఫెసర్ డాక్టర్.మంజుష ,, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రియాంక ,అసిస్టెంట్ ప్రొఫెసర్ నెఫ్రాలజీ డాక్టర్ శ్రీధర్ శర్మ. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రంగస్వామి ,కలదేవకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ భావన, గణాంకాధికారి హేమసుందరం , డి పి హెచ్ ఎన్ ఓ అన్నపూర? ,డిప్యూటీ డెమో చంద్ర శేఖర్ , పి హెచ్ ఎన్ మీనాక్షి , ఎం పి హెచ్ ఈ ఓ శ్రీనివాసమూర్తి , మరియు సిబరేది తదితరులు పాల్గొన్నారు.

## 11 వ రోజు పోలీసు కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహధారుడ్య పరీక్షలు.

### కానిస్టేబుల్ మెయిన్స్(ఫైనల్) పరీక్షకు 267 మంది అభ్యర్దులు ఎంపిక.



కర్నూలు పల్లె వెలుగు ..పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లా కు సంబంధించి కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు కర్నూలు %్యూ్యూ% రెండవ బెటాలియన్ లో 11 వ రోజు దేహదారుడ్య పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి.ఈ దేహాదారుడ్య సామర్థ్య పరీక్షలను కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ రోజు 600 మంది అభ్యర్దులను పిలిచారు. 412 మంది అభ్యర్దులు బయోమెట్రిక్ కు హాజరయ్యారు. వీరికి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాత ఎత్తు, ఛాతీ వంటి ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు నిర్వహించారు.అనంతరం వీరందరికీ ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ లు 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు.1600 మీటర్ల పరుగు పరీక్షలో 309 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.100 మీటర్ల పరుగు పరీక్షలో 189 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.

లాంగ్ జంప్ లో 263 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.

కానిస్టేబుల్ మెయిన్స్(ఫైనల్) పరీక్షకు 11 వ రోజు 267 మంది అభ్యర్దులు అర్హత సాధించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు హోంగార్డు కమాండెంట్ సదరన్ రీజియన్ మహేష్ కుమార్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ క ృష?మోహన్, డిస్పీలు, సిఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు, డిపిఓ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.




## గ్రూప్-1 మెయిన్స్ తేదీలను ప్రకటించిన ఏపీపీఎస్సీ

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) నేడు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల తేదీలను ప్రకటించింది. మే 3 నుంచి 9వ తేదీ వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు నిర్వహిస్తామని వెల్లడించింది. గ్రూప్-1 మెయిన్స్ కు 1:50 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేసినట్టు ఏపీపీఎస్సీ కార్యదర్శి తెలిపారు. గ్రూప్-1 మెయిన్స్ కు 4,496 మంది అర్హత పొందినట్టు వివరించారు. ఈసారి మెయిన్స్ ప్రశ్నాపత్రాన్ని ట్యాబ్ లలో ఇవ్వాలని నిర?యించినట్టు వెల్లడించారు.

2023 డిసెంబరులో 89 గ్రూప్-1 ఉద్యోగాల భర్తీకి ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చింది. 2024 మార్చి 17న గ్రూప్-1 ప్రిలిమ్స్ నిర్వహించారు. అయితే, ప్రిపేర్ అయ్యేందుకు మరింత సమయం కావాలని అభ్యర్థులు కోరడంతో మెయిన్స్ పరీక్షలు మేలో నిర్వహించాలని నిర?యించారు. విశాఖ, అమలాపురం, విజయవాడ, తిరుపతిలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు.



# మధ్యంతర భృతి వెంటనే ప్రకటించాలి

**ఉద్యోగులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిల్ని చెల్లించకపోగా దాచుకున్న ప్రావిడెంట్ ఫండ్, ఏపీ జి ఎల్ ఐ లాంటి సొమ్ములను ప్రభుత్వం అవసరాలకు మళ్లించుకున్నది**



**డోన్ పల్లె వెలుగు జనవరి 21** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు 12 వ పిఆర్సీ కమిషన్ నియమించి మధ్యంతర భృతి వెంటనే ప్రకటించాలని యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు వెంకట సుబ్బారెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు బివై సుబ్బరాయుడు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లక్ష్మీ నాయక్, గోపాల్ డిమాండ్ చేశారు. యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఐదేళ్ళకొకసారి అమలు చేయాల్సిన పేరివిజన్ ను అమలు చేయడంలో పాలకవర్గాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. 2023 జులై 1వ తేదీ నుండి 12వ పిఆర్సీని అమలు చేయాల్సి ఉన్నప్పటికీ పాలకుల విధానాల ఫలితంగా అమలుకు నోచుకోలేదని ఆరోపించారు. గత వైసిపి ప్రభుత్వంలో అమలు చేసిన పిఆర్సీలో ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోయారన్నారు. తాము అధికారంలోకి వస్తే ఉద్యోగ, ఉపాధ్యాయులకు మెరుగైన వేతనాలను అమలు చేస్తామని హామీ ఇచ్చిన వైసిపి ప్రభుత్వం మాట తప్పి ఉన్న జీతాల్లో కోత విధించి ఉద్యోగులను దగా చేసిందని ఆరోపించారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిల్ని చెల్లించకపోగా ఉద్యోగులు తమ అవసరాల కోసం దాచుకున్న ప్రావిడెంట్ ఫండ్, ఏపీజిఎల్ఐ లాంటి సొమ్ములను ప్రభుత్వం తమ అవసరాలకు మళ్లించుకుందని విమర్శించారు. అందుకు ప్రతిఫలంగానే వైసీపీ ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించక తప్పలేదని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉద్యోగ, ఉపాధ్యాయుల ప్రయోజనాలు నెరవేరతాయని, ఉద్యోగుల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతుందని భావించి గత ఎన్నికలలో ఉద్యోగ, ఉపాధ్యాయులు కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారని పేర్కొన్నారు. అయితే ఉద్యోగుల అండదండలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు దాటినా ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో నియమించిన పిఆర్సీ కమిషన్ చైర్మన్.డాక్టర్.మన్మోహన్ సింగ్, కమిషన్ బాధ్యతల నుండి తప్పుకున్నప్పటికీ, నూతనంగా కమిషన్ ను ఏర్పాటు చేయడంలో కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆరోపించారు. పిఆర్సీ సకాలంలో అమలు కాకపోతే పదవీ విరమణ పొందే ఉద్యోగ, ఉపాధ్యాయులు ప్రయోజనాలు అందక తీవ్రంగా నష్టపోతారన్నారు. ఎన్నికలకు ముందు ఉద్యోగ, ఉపాధ్యాయుల ప్రయోజనాలను కాపాడతామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం తక్షణమే ఉద్యోగుల సమస్యలపై ద ృష్టి కేంద్రీకరించాలన్నారు. తక్షణం పిఆర్సీ కమిషన్ ను నియమించి, పిఆర్సీని అమలు చేయాలని కోరారు. పిఆర్సీ అమలయ్యే వరకు 30 శాతం మధ్యంతర భ ృతిని చెల్లించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన 26 వేల కోట్ల బకాయిలను తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు. జన విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి మాణిక్యం శెట్టి గారు మాట్లాడుతూ జిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా సమస్యలపై పోరుబాట తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు మనోహర్, శంషాద్ బేగం,సుమన్, అబ్దుల్ కలాం ,సంజీవ రాయుడు, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల జిల్లాలో విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ముమ్మర తనిఖీలు



**నంద్యాల క్రైమ్. జనవరి 21 .పల్లె వెలుగు** నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో విస్త ృత తనిఖీలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.రోడ్డు ప్రమాదాల నివారణ, అక్రమ మద్యం ,పిడిఎస్ రైస్ , గంజాయి మొదలగు వాటిని అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు విసిబుల్ పోలీసులు నిర్వహించడం జరుగుతుంది.పోలీస్ అధికారులు వారి సిబ్బంది సహాయంతో జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ ల పరిధిలలో సైబర్ క్రైమ్ ,రోడ్డు ప్రమాదాలు, డ్రగ్స్ వాడకం వల్ల జరిగే నష్టాలు ,మహిళలపై జరిగే నేరాలు మొదలగు వాటిపై ప్రజలకు అవగాహన కల్పించారు.జిల్లాలో నేరనియంతరణ శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా విసిబుల్ పోలింగ్ తనిఖీలు ఆయా గ్రామాలలో పోలీసు అధికారులు వారి సిబ్బందిచే ఫుట్ పెట్రోలింగ్ నిర్వహణ.





# రాష్ట్ర అభివృద్ధికి వెన్ను దన్నుగా నిలుస్తున్న బీజేపీ.





**రాష్ట్ర అభివృద్ధికి 3 లక్షల కోట్ల నిధులు. నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులుగా అభిరుచి మదు.**

**నంద్యాల ప్రతినిధి. జనవరి 21 పల్లె వెలుగు** ):కూటమి ప్రభుత్వం అభివ ృద్ధికి బిజెపి పార్టీ వెన్ను దన్నుగా నిలుస్తుందని నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మదు పేర్కొన్నారు.నంద్యాల బిజెపి కార్యాలయంలో మంగళవారం ఉదయం బిజెపి పార్టీ పెద్దలు నంద్యాలకు చేరుకున్నారు.పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఇటీవల జరిగిన జిల్లా అధ్యక్ష ఎన్నికల ఫలితాలను వెల్లడించారు.జిల్లా బిజెపి ఎన్నికల్లో పలువురు పోటీ పడ్డారు.నాటి నుంచి నేటి వరకు అధ్యక్ష పదవి ఎవరికి వర్తిస్తుందో అని ఉత్కంఠంగా ఎదురుచూశారు.బిజెపి పెద్దల సమక్షంలో హర్షధ్వానాల మధ్య జిల్లా అధ్యక్షులుగా అభిరుచి మదు పేరును ప్రకటించారు.అభిమానులు కేరింతలు,ఈలలు,చప్పట్లు,వాయిద్యాలు,భానా సంచ శబ్దాలతో మారుమ్రోగింది.అనంతరం ర్యాలీగా విఘ్నేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై పూలమాలలు,బొకేలు,శాలువాలు కప్పి ఆనందం పంచుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివ ృద్ధి పయనంలో నడవడానికి బిజెపి ఎంతో దోహద పడుతుందని అన్నారు.ఆరు నెలల్లో కూటమి ప్రభుత్వానికి 3 లక్షల కోట్ల నిధులు కేటాయించారని అన్నారు. అయిదు ఏళ్ల నష్టాన్ని మరచిపోయే విధంగా నిధులు అందిస్తున్నారని పేర్కొన్నారు.రైల్వే జోన్,పోలవరం ప్రాజెక్టు,రాజధాని,జాతీయ రహదారులు,రైల్వే జంక్షన్లు కు నిధులు అందించడంతో అభివ ృద్ధి దూసుకుపోతోందని అన్నారు.విశాఖ ఉక్కు,ఆంధ్రుల హక్కు అనే నినాదం పోకుండా 12 వేల కోట్ల నిధులు ఇచ్చి ఆదుకున్నారని అన్నారు.రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా అధ్యక్షులు ఎన్నికలు జరిగాయని అన్నారు.రాష్ట్ర పార్టీ నాయకులు గుర్తించి నంద్యాల జిల్లా అధ్యక్షులుగా ఎన్నికచేసారని బిజెపి పెద్దలు అందరికీ పేరు,పేరున క ృతజ్ఞతలు తెలిపారు.నంద్యాల లో ఆయుధు ఏళ్ల క్రితం బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గా ఉండి 7 నెలల వ్యవధిలో బిజెపి పార్టీకి చేసిన సేవలను గుర్తించి జిల్లా కో ఆర్డినేటర్ పదవి ఇచ్చారని అన్నారు.జిల్లా వ్యాప్తంగా 37 మండలాల్లో 35 మండలాల్లో బిజెపి వ్యవస్థ లేకపోవడాన్ని గుర్తించి బలోపేతం చేశానని అన్నారు.అన్ని మండలాల్లో తిరిగి లక్ష పైన ప్రాథమిక సభ్యత్వాలు చేయించి 1250 బూతు కమిటీలు ఏర్పాటు చేసి దాదాపు 36 మండలాల్లో 33 మండలాల కు అధ్యక్షులతో పాటు కమిటీలు వేయటం జరిగిందని అన్నారు.పని తీరును రాష్ట్ర పార్టీ మెచ్చుకొని ,రాష్ట్రంలో జరిగిన సభ్యత్వ నమోదులో నంద్యాల జిల్లా అయిదవ స్థానంలో,రాష్ట్ర స్థాయిలో నిలబడటం వల్ల ఈ పదవి లభించిందని పేర్కొన్నారు.బాధ్యత పెరిగి,జిల్లా అధ్యక్ష బాధ్యతలు ఇచ్చారన్నారు.రాష్ట్ర పార్టీ నా మీద పెట్టిన ఈ బాధ్యతను దైవంగా భావించి ఎక్కువ సమయం కేటాయిస్తానని అన్నారు.జిల్లా నుంచి అసెంబ్లీ,పార్లమెంట్ కానీ రాబోయే ఎన్నికల్లో రాష్ట్ర పార్టీ తీసుకున్న నిర?యాల్లో భాగంగా కూటమి ఒప్పందాలు పాస్టిస్తుతప్పని సరిగా ఇక్కడినుంచి కొన్ని సీట్లు కోరతామని అన్నారు.అలాగే గ్రామ సర్పంచ్,మున్సిపల్ కౌన్సిల్ ఎన్నికల్లో మా సీట్లు సాదించుకొని గెలిచి తీరుతామని అన్నారు.బిజెపి ప్రముఖులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ ఉత్తర్వులపై వ్యాపారస్థులతో సమావేశం నిర్వ హించిన బేతంచెర్ల కమిషనర్.



**బేతంచెర్ల జనవరి 21 పల్లె వెలుగు** బేతంచెర్ల పట్టణం నందున్న నగర పంచాయితీ కార్యాలయంలో బేతంచెర్ల నగర పంచాయితీ కమిషనర్ హరి ప్రసాద్ ఆధ్వర్యంలో వివిధరకాల వ్యాపారం చేయు వారితో సమావేశం నిర్వహించారు.సమావేశనికి వచ్చిన వ్యాపారస్థులకు పట్టణ పరిధిలో క్యారీ ప్లాస్టిక్ బ్యాగ్స్, ప్లాస్టిక్ గ్లాసులు అమ్మవద్దని తెలిపారు. ఈ ప్లాస్టిక్ వస్తువులను నగరంలో తిరుగాడు పశువులు తిని అనారోగ్యపాలై చనిపోవుట జరుగుతున్నది ఈ విషయాన్ని గమనించి పేపర్ తో తయారు చేసిన బ్యాగులను మాత్రమే వాడాలని కమిషనర్ హరిప్రసాద్ ట్రేడర్స్ కు, మాంస విక్రయ దారులకు ట్రేడర్స్ కు తెలిపారు.

## ఆలయాభివృద్ధికి లక్షరూపాయాలు విరాళం

**కొత్తపల్లి:పల్లె వెలుగు** మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొలనుభారతి దేవి ఆలయాభివ ృద్ధికి ఓ భక్తుడు లక్షరూపాయలను విరాళంగా ఇచ్చారు. మంగళవారం మండల పరిధిలోని శివపురం గ్రామ శివారుల్లోని నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన కొలనుభారతి దేవి ఆలయంలో ఎమ్మెల్యే జయసూర్య, ఆలయ ఈఓ రామలింగరెడ్డి, సర్పంచు చంద్రశేఖర్ యాదవ్, ధర్మకర్తల మండలి చైర్మన్ వెంకటనాయకుడులకు మండలంలోని గువ్వలకుంట్ల గ్రామం మల్లెల భూసిరెడ్డి కుమారుడు భూసిరెడ్డి మహేశ్వర రెడ్డి రూ.1లక్ష విరాలంగా అందించారు. ఆలయాభివ ృద్ధికి దాతలు ముందుకు రావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ మొత్తాన్ని దేవాదాయ శాఖ వారు ఆలయ అభివ ృద్ధి పనుల్లో వాడుకోవాలని సూచించారు.



# జిల్లాలో వేసవిలో త్రాగు నీటి సమస్యలు తలెత్తకూడదు






**రూ. 6.91 కోట్లతో సమ్మర్ యాక్షన్ ప్లాన్**
**మార్చి 15వ తేది నాటికి అన్ని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను పూర్తిగా నింపాలి**
**ఎంపీడీవో లు, గ్రామీణ నీటి సరఫరా అధికారులు, ఈ వో పి ఆర్డీ లు గ్రామాలను సందర్శించి తాగునీటి సరఫరా పరిస్థితిని పరిశీలించాలి**
**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు పల్లె వెలుగు** .జిల్లాలో వేసవి కాలంలో త్రాగు నీటి సమస్య తలెత్తకూడదని, ఇప్పటి నుంచే తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.

మంగళవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో డిస్ట్రిక్ట్ వాటర్ అండ్ శానిటేషన్ మిషన్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.

ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 191 హ్యాబిటేషన్ లలో తాగునీటి సమస్యల పరిష్కారానికి రూ. 6.91 కోట్లతో డ్రౌట్ కంటింజన్సీ ప్లాన్ ను రూపొందించడం జరిగిందని, నిధులు మంజూరు కోరుతూ ఈ ప్లాన్ ను ప్రభుత్వానికి పంపుతామన్నారు. ఇవి కాక ఏవైనా చిన్న చిన్న తాగునీటి సమస్యలుంటే మండల,పంచాయతీ నిధులను వినియోగించుకోవాలని కలెక్టర్ ఎంపిడిఓ లకు సూచించారు..

గత సంవత్సరంలో ఆలూరు లో నీటి సమస్య వచ్చిందని, ఈ సారి ఇలాంటి సమస్యలు రాకుండా ముందుగా నే ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు..జిల్లాలోని 33 సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను పూర్తిగా నింపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..గ్రామాల్లో నీటిని వ ృధా చేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. మోటర్లు వాడకుండా చర్యలు తీసుకోవాలని, టెయిల్ ఎండ్ వరకు అందరికీ నీరు అందేలా పటిష'మైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో నీరు ఎక్కడ నుంచి వస్తున్నాయి ? అదనంగా నీరు ఎక్కడ నుంచైనా నీరు ఇచ్చే అవకాశం ఉందా ? ఉన్న నీటితో ఎన్ని రోజులు నీటి సరఫరా చేయవచ్చు ? ఎన్ని రోజులు నీరు సరిపోతాయి అని పూర్తి స్థాయిలో అవగాహన చేసుకుని అందుకనుగుణంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు..ఈ మేరకు ఎంపీడీవో లు, గ్రామీణ నీటి సరఫరా అధికారులు, ఈ వో పి ఆర్డీ లు గ్రామాలను సందర్శించి తాగునీటి సరఫరా పరిస్థితిని పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు.పంచాయతీ సెక్రటరీ తాగునీటి పరిస్థితిపై పర్యవేక్షణ చేస్తూ ఉండాలన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి నీటిని క్లోరినేషన్ చేయాలని, 15 రోజులకు ఒకసారి వాటర్ ట్యాంక్ క్లీన్ లను చేసి ప్రజలకు స్వఛమైన తాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిపివో ను ఆదేశించారు.సిపిడబ్ల్యూ స్కీమ్ ల నిర్వహణ సక్రమంగా జరిగేలా జిల్లా పరిషత్ సీఈవో తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.



%ఎచీూ% ద్వారా గాజులదిన్నె ప్రాజెక్టు కు సరఫరా చేస్తున్న 290 క్యూసెక్కుల నీరు నష్టం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్,%ఎచీూ% ఇంజనీర్ లను ఆదేశించారు.. కోడుమూరు, గూడూరు మండలాల్లోని లోని 16 గ్రామాలకు తాగునీటి సమస్య ను తీర్చేందుకు హంద్రీ నదికి ఈ నీటిని విడుదల చేయాల్సి ఉందని కలెక్టర్ తెలిపారు.. స్పెషల్ ప్రాజెక్ట్ కింద జిల్లాకు 12481 వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు అయ్యాయని, ఇందుకు సంబంధించి ఇప్పటి వరకు పత్తికొండ, పెద్దకడుబూరు ఎంపిడిఓలు మాత్రమే ప్రతిపాదనలు సమర్పించారని, మిగతా ఎంపిడిఓలు కూడా శు క్రవారం లోపు ప్రతిపాదనలు అందజేయాలని కలెక్టర్ ఎంపిడిఓలను ఆదేశించారు.

హంద్రీ నీవా నీటితో 68 చెరువులకు నీరందించడం లో భాగంగా జిల్లాలోని 39 చెరువులకు గాను ఎంఐ 33 పూర్తిగా నింపారని,మిగతా 6 చెరువులను కూడా త్వరితగతిన నింపాలని కూడా కలెక్టర్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.

అన్ని మండలాల ఎంపిడిఓలు, ఆర్డబ్ల్యూఎస్ ఎఈలు మండలాల్లో ఉన్న నీటి లభ్యత, తదుపరి వేసవి కాలంలో తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

ఆదోని, పత్తికొండ, కర్నూలు డివిజన్ లలో తాగునీటి సమస్యల గురించి సబ్ కలెక్టర్, ఆర్డీఓలు, మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ జిల్లా కలెక్టర్ కు వివరించారు.సమావేశంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, జిల్లా పరిషత్ సీఈఓ నాసరరెడ్డి, జలవనరుల శాఖ ఎస్ఈ బాలచంద్రారెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ రాజశేఖర్, డిపిఓ భాస్కర్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈలు, డిఈలు, ఏఈఈలు, ఎంపిడిఓలు, ఈఓఆర్డిలు తదితరులు పాల్గొన్నారు.

## కొలనుభారతిదేవి ఆలయంలో బహిరంగ వేలంపాట



**కొత్తపల్లి : జనవరి 21పల్లె వెలుగు** మండలంలోని కొలనుభారతిదేవి ఆలయంలో మంగళవారం ఈఓ రామలింగారెడ్డి ఆధ్వర్యంలో దేవదాయ శాఖ తనిఖీ అధికారి హరిచంద్ర రెడ్డి పర్యవేక్షణలో అంగళ్ల ఏర్పాటుకు బహిరంగ వేలం పాట నిర్వహించారు. ఈ వేలంపాటలో ఫోటోలు పెట్టుకునేందుకు రూ.19వేలు, గాజుల అంగడికి రూ.6వేలు, బొమ్మలు అమ్ముకొనేందుకు రూ.6వేలు, కూల్ డ్రింక్స్, ఐస్క్రీమ్ పెట్టుకొనుటకు రూ.24500, బెల్లం చెరుకులు, కలింగర పండ్లు పెట్టుకునేందుకు రూ.9వేలు, అమ్మవారి ఫోటోలు అమ్ముకొనేందుకు రూ.15000 వేలం పాట జరిగిందని చెప్పారు. ఇందులో గత ఏడాది అన్ని అంగళ్లకు గాను రూ.74500 పాట రాగా ఈ ఏడాది. రూ.79500 లు వేలంపాటలో ఆదాయం వచ్చిందని అన్నారు. ఈ వేలం పాటలో అంగళ్ల నిర్వహణకు అనుమతులు పొందిన వారికి 2026 వసంత పంచమి వరకు సమయం ఉంటుందని వెల్లడించారు. అదేవిధంగా 10 నెలల కాల వ్యవదిలో భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించగా రూ.3,21,821 ఆధాయం వచ్చిందని అన్నారు. కార్యక్రమంలో సర్పంచు చంద్రశేఖర్ యాదవ్, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ వెంకటనాయుడు, ఏపీజీబీ బ్యాంకు మేనేజర్, పోలీసు సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, శ్రీ తిరుమల బాలాజీ సేవాసమితి సభ్యులు, ఆలయ సిబ్బంది. అర్చకులు పాల్గొన్నారు.



## ఆధార్ ప్రత్యేక క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి
### ఎంపీడీవో మహబూబ్ ఖాన్



**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 21, పల్లె వెలుగు** ఆళ్లగడ్డ మండల పరిధిలోని వివిధ గ్రామాల సచివాలయం ల వద్ద ఈ నెల 21 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు నిర్వహించే ఆధార్ ప్రత్యేక క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని ఆళ్లగడ్డ ఎం పి డి ఒ మహబూబ్ ఖాన్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ జి వి డబ్లీయూ ఎస్ అండ్ వి ఎస్ డబ్లీయూ ఎస్ విజయవాడ వారి ఆదేశాల మేరకు ఈ ఆధార్ ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నాం అన్నారు. 0 నుండి 6 సంవత్సరముల వయస్సు గల పిల్లలకు కొత్త ఆధార్ కార్డుల కొరకు నమోదు చేసుకోవాలని తెలిపారు. 21 వ తేదీన మిట్టపల్లె సచివాలయం వద్ద, 22 వ తేది ఓబుళం పల్లె సచివాలయం వద్ద, 23 న బాచిపల్లె, 24 న ఆర్ క ృషా?పురం సచివాలయం ల వద్ద ఆధార్ ప్రత్యేక క్యాంపులను నిర్వహిస్తున్నామని ఈ అవకాశన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# రసాయనిక ఎరువులు వాడకం తగ్గించాలి..





**రుద్రవరం ప్రతినిధి జనవరి 21 పల్లె వెలుగు**
మండలంలోని కోటకొండ మరియు ఎల్లావత్తుల గ్రామాలలో మంగళవారం నాడు మండల వ్యవసాయ అధికారి శ్రీ బీవీ.నాగేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ కోటకొండ గ్రామంలో ఇండి గ్యాప్ పొలంబడి అనే కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ పొలంబడి కార్యక్రమంలో రైతులకు రసాయనిక ఎరువులు వినియోగం మరియు సిఫారసు చేసిన పురుగుమందుల వాడకం గురించి తెలియజేశమని తెలిపారు. మినుము లో పల్లాకు తెగులు నివారణకు విత్తన శుద్ధి పాటించడంతో పాటు పొలం చుట్టూ నాలుగు సాళ్లు జొన్న విత్తుకోవడం, తెల్ల దోమ నివారణకు పసుపు రంగు అట్టలు ఏర్పాటు చేసుకోవడం మరియు వేప నూనె పిచికారీ యాజమాన్య పద్ధతులు పాటించడం మరియు సిఫారసు చేసిన అసిటామీప్రైడ్ అనే మందును లీటర్ నీటికి 1 గ్రాము చొప్పున పిచికారి చేసుకున్నట్లయితే పల్లాకు తెగులును నివారించుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం నంద్యాల నుండి వ్యవసాయ అధికారి ప్రభావతమ్మ మాట్లాడుతూ అధిక రసాయనిక ఎరువులు వాడడం వలన భూసారం దెబ్బతింటుందని, రైతులు సేంద్రియ మరియు జీవన ఎరువులు వాడుతూ భూసారాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. విచక్షణ రహితంగా పురుగుమందులు వాడకుండా సమగ్ర సస్య రక్షణ పద్ధతులు పాటించి పెట్టుబడి తగ్గించి వాతావరణ కాలుష్యాన్ని నివారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారులు రాజు, పహిమాతబస్సుమ్, రైతు సేవ కేంద్రాల సిబ్బంది రేవతి, రేష్మ, శివక ృష? మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## సకాలంలో విధులకు హాజరు కావాలి
### -నిర్మాణాలలో నాణ్యత పాటించాలి

**కొత్తపల్లి: జనవరి 21 పల్లె వెలుగు** సచివాలయ సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని, అదేవిధంగా గ్రామాలలో నిర్మాణాలు చేస్తున్న బిడ్జిల నిర్మాణాలను నాణ్యతగా పాటించాలని ఎంపీడీఓ మేరి సూచించారు. మంగళవారం మండల పరిధిలోని దుద్యాల సచివాలయాన్ని తనిఖీ చేసిన అనంతరం డ్రైనేజీలపై నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. అదేవిదంగా హాజరు, రికార్డులు, రిజిస్టర్లలో తప్పులేకుండా చూసుకోవాలని సూచించారు. అదేవిధంగా నిర్మాణాలు నాణ్యతగా చేయాలని సూచించారు.




## నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులుగా ఎన్నిక అయిన డాక్టర్.అభిరుచి మధును అభినందించిన బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున ...

**నంద్యాల ప్రతినిధి :- జనవరి 22 పల్లె వెలుగు** భారతీయ జనతా పార్టీ సంస్థాగతంగా పార్టీ బలోపేతానికి క ృషి చేస్తున్న విషయం అందరికి తెలిసిందే. జాతీయ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, మండల స్థాయి, పోలింగ్ బూత్ కమిటీలను పూర్తి చేసే విషయంలో నిమగ్నం అవుతూ పార్టీలో సీనియర్లకు, యువతకు అవకాశాలు ఇచ్చే విధంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని అన్ని జిల్లాలకు నూతన అధ్యక్షులను సంస్థాగతంగా బీజేపీ పార్టీకి చెందిన కార్యకర్తలు, నాయకులు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ఎన్నుకోవడం జరిగింది. బిజెపి యూత్ లీడర్ కొట్టె మల్లికార్జున మీడియాతో మాట్లాడుతూ నంద్యాల జిల్లా అధ్యక్షులుగా ఎన్నిక అయిన డాక్టర్. అభిరుచి మధుకు అభినందనలు తెలపడం జరిగింది.నంద్యాల జిల్లా అధ్యక్షులుగా ఎంపికవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాం అని పేర్కొన్నారు. నంద్యాల జిల్లా అధ్యక్ష ప్రకటన ఎంపిక జరిగిన వెంటనే నాయకులు ,కార్యకర్తలు, స్థానిక ప్రజలతో కలిసి వినాయకుని గుడికి వెళ్లి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది.అదే విధంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో ఎన్నికల ఫలితాలు తర్వాత ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చాక బిజెపి పార్టీ తరపున అన్ని జిల్లాలకు అధ్యక్షులను సంస్థాగతంగా ప్రకటించడంతో బిజెపి పార్టీలో నూతన ఉత్సాహంతో పాటు, పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. రాబోయే రోజుల్లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో నంద్యాల జిల్లా లో బిజెపి పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరినీ కలుపుకొని ముందుకు వెళతామని , అలాగే ప్రజా



సంక్షేమం కోసం క ృషి చేస్తున్న కేంద్ర ప్రభుత్వం, ఏపీ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పథకాలు అమలను, అభివ ృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్తామని తద్వారా బిజెపి పార్టీ బలోపేతం కోసం పెద్ద ఎత్తున క ృషి చేస్తామని బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున మీడియాతో మాట్లాడడం జరిగింది. అందుకు గాను స్థానిక కార్యకర్తలు నాయకులు అభిమానులు ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

# జిల్లా పోలీసు కార్యాలయ ఆధునీకరణకు చర్యలు చేపడతాం





**- రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత**
**ఆరు మాసాల పసిబిడ్డపై అఘాయిత్యానికి పాల్పడిన నిందితుడికి ఐదు మాసాల్లో శిక్షపడేటట్లుగా చర్యలు చేపట్టిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,ఐపిఎస్ ను అభినందించిన హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత**
**గంజాయి నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించిన రాష్ట్ర హెూంశాఖ మంత్రి అనిత**

**విజయనగరం చీఫ్ బ్యూరో జనవరి 21 పల్లె వెలుగు** రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత జిల్లా పోలీసు కార్యాలయాన్ని జనవరి 21న సందర్శించి, పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ రాష్ట్ర హెూం శాఖా మంత్రి వంగలపూడి అనితకు పుష్ప గుచ్ఛంను అందించి, స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర హెూంశాఖా మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ - జిల్లా పోలీసు మరియు ఆర్మ్డ్ రిజర్వు కార్యాలయాల అభివ ృద్ధి మరియు ఆధునీకరణకు అవసరమైన నిధులను మంజూరు చేస్తామని, అందుకు సంబంధించిన ప్రతిపాదనలను పంపాలని జిల్లా ఎస్పీని కోరారు. పోలీసు కార్యాలయంలోని ప్రతీ సీటును సందర్శించి, మినిస్టీరియల్ సిబ్బంది నిర్వర్తించే విధులు, వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా ప్రతీ రోజూ ఉదయం 4గంటలకే విధులకు హాజరవుతున్నారని, కష్టపడుతున్నారని, రేపటితో నియామక ప్రక్రియ ముగుస్తున్నట్లుగా రాష్ట్ర హెూంమంత్రికి జిల్లా ఎస్పీ తెలిపారు. అనంతరం, రాష్ట్ర హెూంశాఖా మంత్రి జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంను, ఆర్మ్ డ్ రిజర్వు కార్యాలయాన్ని సందర్శించారు. పోలీసు నియామక ప్రక్రియ ఏవిధంగా జరుగుతున్నది జిల్లా ఎస్పీని అడిగి తెలుసుకున్నారు. నియామక ప్రక్రియ పూర్తయితే రాష్ట్ర వ్యాప్తంగా పోలీసుశాఖ బలోపేతం అవుతుందన్నారు. ఇటీవల రామభద్రపురం పోలీసు స్టేషనులో ఆరు మాసాల పసికందుపై

అఘాయిత్యానికి పాల్పడిన నిందితుడికి కేసు నమోదైన ఐదు మాసాల వ్యవధిలోనే 25 సం.లు జైలుశిక్ష విధించే విధంగా ప్రాసిక్యూషను పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టినందుకుగాను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ను రాష్ట్ర మంత్రివంగలపూడి అనిత ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలో గంజాయి నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు. ఛార్జ్ షీట్స్ ను నిర్ధిష్ట సమయంలోగా న్యాయ స్థానాల్లో దాఖలు చేయాలని, కేసుల వివరాలు, దర్యాప్తు అంశాలను ఎప్పటికప్పుడు %జఋచీూ% లో సకాలంలో నేర నియంత్రణలో సాంకేతికతను, సిసి కెమెరాలను, డ్రోన్స్ వినియోగించాలన్నారు. నేర నియంత్రణలో సిసి కెమెరాలు, డ్రోన్స్ ఎంతగానో ఉపయోగపడుతున్నాయని, సిసి కెమెరాల ఏర్పాటుకు ఎక్కువ ప్రాధాన్యత కల్పించాలని, ముఖ్య కూడళు ్ళ, ప్రాంతాలు, రద్దీ ప్రదేశాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీని ఆదేశించారు. ఒక డ్రోన్ 20మంది

పోలీసులు చేసే పని చేసే అవకాశం ఉందని, ప్రతీ పోలీసు డ్రోన్ ఆపరేట్ చేసే విధంగా శిక్షణ పొందాలన్నారు. జిల్లాలో ప్రతీ పోలీసు స్టేషనుకు డ్రోన్ ఆవస్యకత ఉందని, త్వరలో 30 డ్రోన్స్ ను అందించేందుకు క ృషి చేస్తానని జిల్లా ఎస్పీకి రాష్ట్ర మంత్రిస్పష్టమైన హామీ నిచ్చారు. డ్రోన్స్ ను వినియోగించేందుకు అవసరమైన శిక్షణను త్వరితగతిన పూర్తి చేయాలని, డ్రోన్ శిక్షణలో మహిళా పోలీసు కానిస్టేబుళ్ళకు ఎక్కువగా ప్రాధాన్యత కల్పించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ను రాష్ట్ర హెూంశాఖామాత్యులు అనిత ఆదేశించారు. రాష్ట్ర హెూం శాఖా మంత్రి వెంట రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పల నాయుడు, విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అతిథి గజపతిరాజు, జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఒఎస్టీ అనిల్ పులిపాటి, ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు, ఇతర ప్రజా ప్రతినిధులు, పోలీసు

అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.







## దండోరా డప్పులతో..
## చలో హైదరాబాద్ జయప్రదం చేయండి.



**నందికొట్కూరు జనవరి 21 పల్లె వెలుగు** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందక ృష? మాదిగ పోరాట ఫలితంగా ఎస్సీ వర్గీకరణ పట్ల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని మాదిగల ఆకాంక్ష అయిన డప్పుల దరువుతో హైదరాబాద్ మహానగరంలో ఫిబ్రవరి 7న లక్షలాదిగా మాదిగలతో నిర్వహించే లక్ష డబ్బులు వెయ్యి గొంతుకలు ప్రతి మాదిగ బిడ్డ పాల్గొని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నందికొట్కూరు మండల ఇన్చార్జ్ కె.వి రమణ మాదిగ పిలుపునిచ్చారు. మంగళవారం నందికొట్కూరు పట్టణంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందక ృష? మాదిగ పిలుపుమేరకు లక్ష డబ్బులు వెయ్యి గొంతుకల కార్యక్రమం జయప్రదం పై ఏబీఎం పాలెం నందు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కెవి రమణ మాదిగ, జిల్లా నాయకులు ప్రేమ్ రాజు మాదిగ, విజ్జి మాదిగ, వార్డ్ కౌన్సిలర్ చిన్నరాజు, టిడిపి నాయకులు నిమ్మకాయల రాజు మాదిగ ఆధ్వర్యంలో చైతన్య సమాయత్త జయప్రద ర్యాలీ వీధులయంట చేపట్టారు. ఈ సందర్భంగా వారు ప్రతి మాదిగ బిడ్డ తల్లి వస్తు దండోరా డప్పులతో తరలిరావాలని నినాదాల చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా దళితుల ఆశాజ్యోతి మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కార్యకర్తలను ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కె వి రమణ మాదిగ మాట్లాడుతూ మాదిగ మాదిగ కులాల చిరకాల ఆకాంక్ష అయిన ఎస్సీ వర్గీకరణ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు రాష్ట్రాలలో అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఇది సరికాదన్నారు. ఇకనైనా ఆలస్యం చేయకుండా ఎస్సీ వర్గీకరణ అమలు చేసి మాదిగ మాదిగ ఉపకులాలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందక ృష? మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్ మహానగరం నందు లక్షలాది డబ్బులు వేయి గొంతులు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రతి మాదిగ బిడ్డ డప్పుల దరువుతో తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీఎన్ పాలెం ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు మహేష్ మాదిగ, వెంకటరమణ, తిక్క స్వామి, సంజీవుడు, మద్దిగట్ల రాజు, బోల్లెద్దుల నాగశేషులు,సిరిగిరి జయన్న, చంద్రపాల్, కోడుమూరు రాజేష్, దిలీప్, నిమ్మకాయల మేఘరాజ్, ఏబీఎన్ పాలెం పెద్దలు మరియు యువకులు పాల్గొన్నారు.



## కాటసాని పుల్లమ్మ కు ఘన నివాళి



**బనగానపల్లె జనవరి 21 పల్లె వెలుగు** అవుకు మండలం గుండ్ల సింగవరం గ్రామానికి చెందిన కాటసాని సంజీవ రెడ్డి తల్లి కాటసాని అట్ల పుల్లమ్మ( 90 సంవత్సరాలు)మంగళవారం మ ృతి చెందారు. విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి వారి స్వగ ృహానికి వెళ్లి మ ృతదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు . అవుకు మండల వైఎస్ఆర్ పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి ఆయనతో పాటు ఉన్నారు.

ప్రాణం ఉన్నప్పుడు
నాలుగు మాటలు
చెప్పలేని మీరు
ప్రాణం లేని నా ముందు
రాల్చే కన్నీటి చుక్కలు
ఎవరికోసం

నాతో కలిసి
నవ్వలేని మీరు
నా ఊపిరి ఆగాక
ఆ నడక అంత దూరం
ఎవరికోసం

కడుపు నిండా
నాలుగు మెతుకులు
పెట్టడానికి ఆలోచించే మీరు
నా చిత్రపటం ముందు
పంచ పరమాన్నం
ఎవరికోసం

మంచిగా బతకలేక
అందరి దగ్గర మంచి
అనిపించుకోవడానికి
అన్ని వేషాలు
ఎవరికోసం...ఆర్.కే.ఆర్!



# ఆంధ్రప్రదేశ్ లో సిస్కో జిసిసి సెంటర్ ఏర్పాటు చేయండి

**నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు సహకారం అందించండి**
**సిస్కో వైస్ చైర్మన్ ఫ్రాన్సిస్ కట్సౌదాస్ తో మంత్రి లోకేష్ భేటీ**

**దావోస్: చీఫ్ బ్యూరో జనవరి 21 పల్లె వెలుగు** అన్నివిధాల అనుకూల వాతావరణం కలిగిన విశాఖపట్నంలో సిస్కో గ్లోబల్ కెపాసిటీ సెంటర్ (%+జజ%) ఏర్పాటుచేయాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు. ప్రముఖ బహుళజాతి ఐటిసంస్థ సిస్కో వైస్ ప్రెసిడెంట్ ఫ్రాన్సిస్ కట్సౌదాస్ తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ దావోస్ బెల్వేడేర్ లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యంగా వైజాగ్, విజయవాడ, తిరుపతి పరిసరాల్లో అనువైన స్థలం, ప్రతిభకలిగిన ఐటి వ ృత్తినిపుణులు అందుబాటులో ఉన్నారు. %ఖూూ%లోని భారతీయ %×ు% వర్క్‌ఫోర్స్‌లో 25% పైగా తెలుగు కమ్యూనిటీకి చెందిన వారు ఉన్నారు. భారతదేశంలో ఎపి అతిపెద్ద ఐటి పూల్‌లలో ఒకటిగా ఉంది.ఎఐ, క్వాంటమ్ కంప్యూటింగ్, బయోటెక్నాలజీ, పునరుత్పాదక ఇంధనరంగాల్లో నైపుణ్యాభివ ృద్ధి ద్వారా డీప్-టెక్ హబ్‌గా మారడంపై ద ృష్టి సారించాం. అతిపెద్ద టాలెంట్ పూల్ ఉన్న ద ృష్ట్యా కంపెనీ దీర్ఘకాల వ్యూహానికి ఎపి అనువుగా ఉంటుంది. అన్నివిధాలా అనుకూలతలు కలిగిన ఎపిలో కంపెనీ తయారీ నెట్‌వర్క్‌ను విస్తరించండి. అతిపెద్ద ఐటి పూల్ కలిగిన ఎపిలో ఎఐ, నెట్‌వర్కింగ్, సైబర్‌సెక్యూరిటీలో అత్యంత నైపుణ్యం కలిగిన %×ు% వర్క్‌ఫోర్స్‌ను రూపొందించడానికి నైపుణ్యాభివ ృద్ధి కార్యక్రమాలకు సహకారం అందించాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు.

సిస్కో వైస్ ప్రెసిడెంట్ ఫ్రాన్సిస్ కట్సౌదాస్ మాట్లాడుతూ... సాఫ్ట్ వేర్, నెట్ వర్క్, సైబర్ సెక్యూరిటీ సొల్యూషన్స్ లో అగ్రగామిగా ఉన్న సిస్కో సిస్టమ్స్ 80 కంటే ఎక్కువ దేశాల్లో 200కి పైగా కార్పొరేట్ కార్యాలయాలతో 84వేల మందికి పైగా ఉద్యోగులను కలిగి ఉందని తెలిపారు. 2024 ఆర్థిక సంవత్సరంలో %వి%54 బిలియన్ల ఆదాయం (రూ.4.6 లక్షల కోట్లు) సాధించిన సిస్కో నెట్‌వర్కింగ్ (ఈథర్‌నెట్, ఆప్టికల్, వైర్‌లెస్, మొబిలిటీ), డాటా భద్రత, సహకారం (వాయిస్, వీడియో, డేటా), డేటా సెంటర్‌లు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (%×శీ%) వంటి రంగాల్లో సాంకేతిక సేవలను అందిస్తోందని తెలిపారు. యుఎస్ వెలుపల సిస్కో అతిపెద్ద గ్లోబల్ డెవలప్ మెంట్ సెంటర్ బెంగుళూరులో పనిచేస్తోంది. బెంగుళూరులో విప్రో, ఇనోసీస్ లతో జాయింట్ డెవలప్ మెంట్ సెంటర్లు ఉన్నాయి. గో టు మార్కెట్ వ్యూహంతో ప్రపంచవ్యాప్తంగా 2500కు పైగా ఐటి కంపెనీల భాగస్వామ్యం కలిగి ఉన్నాం. భారత్ లో త్వరలో 1.5 బిలియన్ డాలర్లు వెచ్చించి ఫ్లెక్స్ సంస్థ తయారీ భాగస్వామిగా కాంట్రాక్ట్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని భావిస్తున్నాం. సమర్థవంతమైన మానవవనరుల కోసం భారత్ లో కార్యకలాపాలపై ద ృష్టిసారించాం. ఇందులో భాగంగా 5లక్షలమంది సైబర్ సెక్యూరిటీ నిపుణులకు శిక్షణ ఇవ్వాలని భావిస్తున్నాం. సిస్కో ద్వారా శిక్షణ పొందిన వారిలో 95శాతం మంది మంచి ఉద్యోగాలను సాధించడం, ఉన్నత విద్యావకాశాలను పొందుతున్నారు. ఎపి ప్రతిపాదనలపై కంపెనీలోని సహచరులతో చర్చించి నిర?యం తీసుకుంటామని కట్సౌదాస్ చెప్పారు.



పల్లె వెలుగు

బుధవారం 22-01-2025

# అంతర్జాతీయస్థాయి జంప్ రోప్  పోటీలలో ఇండి(30 సెకండ్స్ సైక్లింగ్





**నంద్యాల ప్రతినిధి. జనవరి 21 .పల్లె వెలుగు** ):అంతర్జాతీయస్థాయి జంప్ రోప్ పోటీలలో ఇండి(30 సెకండ్స్ సైక్లింగ్ డబుల్ టచ్ స్పీడ్ లో ఇండీయా తరుపున సిల్వర్ మెడల్స్ సాదించిన రిషిక్ నాగేష్. నంద్యాల జిల్లా నుండి అంతర్జాతీయ స్థాయి జంప్ రోప్ పోటీలలో సౌత్ ఏషియన్ ఇంటరనేషనల్ జంప్ రోప్ పోటీలు నేపాల్ఇండియా తరపున సిల్వర్ మెడల్ సాధించిన ఆర్ రిషిక్ నాగేష్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ శాఖ మాత్యులు ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నిమ్మకాయలు సుధాకర్ మరియు రాష్ట్ర వ్యవస్థాపక ప్రెసిడెంట్ ఏపీ రెడ్డి జంప్ రోప్ స్టేట్ సెక్రటరీ సుబ్బయ్య పాల్గొన్నారు.





## క్యాట్ ఒలంపియాడ్ రిజల్ట్స్ లో సత్తా చాటిన నంద్యాల బ్రాంచ్ 3 శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు.



**నంద్యాల జిల్లా బ్యూరో:-జనవరి 21 పల్లె వెలుగు** నంద్యాల ఎన్జీవోస్ కాలనీలోని శ్రీ చైతన్య పాఠశాల మూడో బ్రాంచ్ నందు 6,7,9 తరగతులు చదువుతున్న మా విద్యార్థులు పాలకొండ నిహార్, పోతురాజు కీర్తి ప్రియ, రూపనుగుడి లిఖిత, గుడిపల్లి హిమ సుస్మిత, సోమిశెట్టి శైలజ, వంగల భవ్య శ్రీ,మెరువ దివ్య. 2024-2025 సంవత్సరం క్యాట్ ఒలంపియాడ్ లెవెల్ 2 లో క్యాష్ అవార్డ్, మెడల్, మెరిట్ సర్టిఫికెట్ సాధించడం జరిగినది. మెడల్ మరియు మెరిట్ సర్టిఫికెట్లు 31 మంది విద్యార్థులు, మెరిట్ సర్టిఫికెట్లు 37 మంది విద్యార్థులు సాధించడం జరిగినది. శ్రీ చైతన్య స్కూల్ పాఠశాలల ఏజీఎం సురేష్ ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని గెలుపొందిన మా విద్యార్థులను అభినందిస్తూ ప్రతి విద్యార్థిలో మేధాశక్తి ఉంటుందని, ఇలాంటి ప్రతిభా పరీక్షలలో మీరు పాల్గొని విజయం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం సురేష్ , ఆర్ ఐ కోటయ్య చౌదరి , ప్రిన్సిపాల్ మౌలా బిబి మేడం , అకాడమిక్ డీన్ షాలు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగినది.

# చంద్రబాబు నాయుడు కృషితో విశాఖ ఉక్కుకు ఆర్థిక భరోసా

### -మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల ప్రతినిధి. జనవరి 21 . .పల్లె వెలుగు** ):ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కృషితో విశాఖ ఉక్కుకు ఆర్థిక భరోసా లభించిందని . ఉత్తరాంధ్రకే గాక యావత్ ఆంధ్రరాష్ట్రానికి మణిహారం విశాఖ కర్మాగారం. వేలది మంది తెలుగోళ్ళు కలిసి విరోచిత పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న సంస్థ విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుజ్జీవింపజేయడానికి ఎన్డీఏ ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు. ఈ సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో నాపై ఉన్న కేసుల నుంచి నాకు విముక్తి కల్పించండి, కావాలంటే మా రాష్ట్రాన్ని తాకట్టుపెడతానని సీఎంగా జగన్ రెడ్డి ఢిల్లీ వెళ్లేవాడని . నేడు అందుకు భిన్నంగా సీఎం చంద్రబాబు హస్తీనాకు వెళ్ళి వస్తున్నారన్నారు . ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హస్తీన పర్యటనకు వెళ్ళి వచ్చిన ప్రతీసారి ఆంధ్రప్రదేశ్ కు కేంద్రం గుడ్ న్యూస్ చెప్తునే ఉందని నేడు ఆర్థిక సంక్షోభంలో పూడుకుపోయిన విశాఖ స్టీల్ ప్లాంట్ను కాపాడేందుకు రూ. 11,440 కోట్లు ఆర్థిక ప్యాకేజీని ఇచ్చేందుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినేట్ కమిటీ ఆమోదముద్ర వేసిందన్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేయాలని, ఉక్కు ఆస్తులను అమ్ముకోవాలని జగన్ రెడ్డి ప్రయత్నిస్తే, విశాఖ ఉక్కును ఏ విధంగా పరిరక్షించాలని చంద్రబాబు ఆహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు . ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తికి సామర్థ్యమున్న విశాఖ స్టీల్ ప్లాంట్ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అప్పుల్లో కూరుకుపోయిందని. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉత్తరాంధ్ర అభివృద్ధితో పాటు విశాఖ ఉక్కు పరిశ్రమపై ప్రత్యేక దృష్టి సాధించిందన్నారు . ఈ సంక్షోభం నుంచి గట్టెక్కాలంటే రూ. 18 వేల కోట్లైన అవసరమని విశాఖ పర్యటనకు వచ్చిన కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామికి టీడీపీ నాయకులు విన్నవించిన కొద్ది రోజులకే ఎమర్జెన్సీ అడ్వాన్స్ ఫండ్ కింద జీఎస్టీ చెల్లింపులకు రూ. 500 కోట్లు, ముడిసరుకు సంబంధించి బ్యాంకు అప్పుల చెల్లింపులకు రూ. 1,150 కోట్లు చొప్పున మొత్తం రూ. 1,650 కోట్లను రెండు విడతల్లో కేంద్రం ఆర్థిక సాయం అందించిందన్నారు .. నేడు స్టీల్ ప్లాంట్ను సంక్షోభం నుంచి ఆదుకునేందుకు చంద్రబాబు కృషికి ఫలితంగా రూ. 11,440 కోట్లు సాయాన్ని కేంద్ర ప్రకటించడం అభినందనీయమని . 1994లో నష్టాల పేరుతో బీఐఎస్ఆర్ ప్రమాదం ఏర్పడితే, దాన్ని అధిగమించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబడి పునర్వ్యవస్థీకరణ జరపకుండా, ప్లాంట్లను అమ్మడానికి ప్రయత్నించిందని అందుకు ఎర్రన్నాయుడు నేతృత్వంలో టీడీపీ ఎంపీలు పోరాటంతో కాంగ్రెస్



ప్రభుత్వం వెనక్కి తగ్గిందన్నారు. 1998లో నాటి ప్రధాని వాజ్ పేయ్ గారితో మాట్లాడి రూ. 1,650 కోట్లు తీసుకువచ్చి విశాఖ ఉక్కును పరిరక్షించారని. కేంద్ర ప్రభుత్వమిచ్చిన రుణాన్ని ఈక్విటీగా మార్చాలని, రుణంపై వడ్డీని మాఫీ చేసి బీఐఎస్ఆర్కు వెళ్ళకుండా తప్పించాలని టీడీపీ ఎంపీలు కోరడంతో నాటి ఉక్కు శాఖ మంత్రి నవీన్ పట్నాయక్ రూ. 1,333 కోట్ల రుణాన్ని ఈక్విటీగా మార్చడంతో పాటు విశాఖ స్టీల్ ప్లాంట్ సమగ్రాభివృద్ధి కోసం కన్సల్టెంటు కూడా ఏర్పాటు చేశారన్నారు . ఉక్కు కర్మాగారానికి రికార్డు స్థాయిలో లాభాలు వచ్చేలా తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేయడం జరిగిందని, 2002లో అప్పటి కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా పేర్కొనడం జరిగిందని. అప్పుడు నష్టాల్లో ఉన్నప్పుడు కాపాడింది,నేడు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో నుంచి స్టీల్ ప్లాంట్ను గట్టెక్కించింది చంద్రబాబు అని తప్పుడు కూతలతో వైసీపీ ఎంత దుష్ప్రచారం చేసినా వారి మాటలను వినే పరిస్థితుల్లో ప్రజలు లేరనే విషయాన్ని వారు గ్రహించాలన్నారు.

## శ్రీశైలం లో సాంస్కృతిక కార్యక్రమాలు



**శ్రీశైలం. జనవరి 21పల్లె వెలుగు** శ్రీశైలం సాంస్కృతిక కార్యక్రమాలు

దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా మంగళవారం అభినయ కల్చరల్ అకాడమి, వనపర్తి వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో ఆనంద నర్తన గణపతి, శివతాండవం, లింగాష్టకం తదితర గీతాలకు సమన్విత, అక్షర, విజితశ్రీ, సంయుక్త తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర?ంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన నిర్వహించబడుతున్నాయి.



# రైతులకు నష్టం కల్గించం... నీళ్లు పారించుకోండి.

### అటవీ భూములను ఇబ్బందులు కల్గించవద్దు.

### పైపులైన్లు భూమిలో కాకుండా పైన వేసుకోండి.”





**నంద్యాల ప్రతినిధి :- జనవరి 21పల్లె వెలుగు**

నంద్యాల జిల్లా,మహానంది,బండి ఆత్మకూరు గ్రామాలకు చెందిన రైతులకు నష్టం కల్గించం..అటవీ భూములను ఇబ్బందులు కలిగించకుండా నీళ్లు పారించుకోవచ్చని అటవీ శాఖ అధికారులు సానుకూలంగా స్పందించారని సీనియర్ న్యాయవాది తాతి రెడ్డి తులసిరెడ్డి పేర్కొన్నారు. హైవే సమీపంలోని ఫారెస్ట్ కంజర్వేటర్ కార్యాలయంలోని అటవీ సంరక్షణ అధికారి కృష?మూర్తి తో రైతులు పడుతున్న ఇబ్బందులపై చర్చించారు. అటవిభూములకు ఇబ్బందులు కలిగించకుండా పైపులు కనిపించేవిధంగా ఏర్పాటు చేసుకోవాలని రైతులకు ఇబ్బందులు కలిగించమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మీడియా తో మాట్లాడుతూ నంద్యాల,మహానంది,బండి ఆత్మకూరు ప్రాంతాల్లో కొందరు రైతులు పట్టా భూములకు తెలుగుగంగ నుంచి పైపులు వేసుకొని నీటిని పారించుకునేవారన్నారు. ఇటీవల కొందరు ఫారెస్ట్ అధికారులు పైపులను తొలగించడంతో రైతులు ఇబ్బందులు పడ్డారని అన్నారు. రైతుల కు నీరు లేకపోతే చేలా నష్టపోతారని అటవీ సంరక్షణ అధికారి దృష్టికి తీసుకొని వచ్చానని అన్నారు. అటవీ భూముల్లో కొందరు రైతులు భూమిలోపల పైపు లైన్లు అనుమతులు లేకుండా వేయడంతో తొలగించామని,రైతులకు ఇబ్బందులు లేకుండా అటవీ భూముల్లో పైపు లైన్లు కనిపించేవిధంగా రైతులు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారన్నారు. తెలుగుగంగ నుంచి నీళ్లు పారించుకునే రైతులు అధికారులకు ఇబ్బంది లేకుండా భూమిపై పైపులు వేసుకోవాలని అన్నారు. రైతన్నల సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకొని రావాలని అన్నారు.




printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com